# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper
# టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం


పంచాంగం - 26 డిసెంబర్ 2025 - శుక్రవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - హేమంత ఋతువు
పుష్య మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:47
సూర్యాస్తమయం - సా. 5:45
తిథి - పంచమి మ. 1:39 వరకు
తరువాత షష్ఠి
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - ధనిష్ఠ ఉ. 8:09 వరకు
తరువాత శతభిష
యోగం - వజ్ర మ. 3:05 వరకు
కరణం - భాలవ మ. 1:39 వరకు, భాలవ మ. 1:39 వరకు
వర్జ్యం - మ. 3:42 నుండి సా. 5:21 వరకు
దుర్ముహూర్తం - ఉ. 10:26 నుండి ఉ. 11:10 వరకు, మ. 2:49 నుండి మ. 3:33 వరకు
రాహుకాలం - మ. 1:38 నుండి మ. 3:00 వరకు
యమగండం - ఉ. 6:47 నుండి ఉ. 8:09 వరకు
గుళికకాలం - ఉ. 9:31 నుండి ఉ. 10:54 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:11 నుండి తె. 5:59 వరకు
అమృత ఘడియలు - రా. 1:34 నుండి తె. 3:13 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:54 నుండి మ. 12:38 వరకు


సంపుటి: 3 సంచిక: 92 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శుక్రవారం, డిసెంబర్ 26 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి

# వాజ్‌పేయి







**వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ**

**రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన**

**వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర...యుగపురుషుడు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**అమరావతి,డిసెంబర్ 25 :**దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. మిగతా2లో...



## కర్నాటకలో ఘోర బస్సు

# ప్రమాదం

**టూరిస్ట్ బస్సును ఢీకొన్న కంటెయినర్ లారీ**

**మంటలు చెలరేగడంతో 17మంది బుగ్గి**

**క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స**

**రాష్ట్రపతి , ప్రధాని మోడీ సంతాపం**

**బెంగళూరు,డిసెంబర్ 25 :**కర్నాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ను లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవర గుండనహళ్లి శివారులో తెల్లవారు 3 గంటల మిగతా2లో...

## 370 రద్దుతో కాశ్మీర్‌లో

# భారత రాజ్యాంగం అమలు

**● గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు ● లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం ● జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ**



**లక్నో,డిసెంబర్ 25 :** ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశాం అన్నారు. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలుచేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడింది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో

# క్రిస్మస్ శోభ

**● చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు ● మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక ● హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ● విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు ● పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు**



**హైదరాబాద్/విజయవాడ,డిసెంబర్ 25 :** క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహి ంచుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభ మయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక మిగతా2లో...




## ఒడిషాలో

# భారీ ఎన్‌కౌంటర్

**మావోయిస్ట్ కీలక నేత గణేశ్ హతం**

**మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి**

## వేలకోట్లు సంపాదనలో

# ఓ ఇద్దరు మంత్రులు

**● ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు ● కొంతమంత్రి మంత్రులు భూ దందాలతో సంపాదన ● దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం ● సిఎంగా రేవంత్ భాష పద్ధతిగా లేదు ● కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**



**హైదరాబాద్,డిసెంబర్ 25 :** రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు . వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్ల డం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మిగతా2లో...



## విద్యార్థులకు తిండిపెట్టలేని

# స్థితిలో ప్రభుత్వం

**- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం**

**సిద్దిపేట,డిసెంబర్ 25 :** అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ మిగతా2లో...

## ఒకప్పటి ఐటి మ్యాన్...

# నేటి ఎఐ మ్యాన్

**- చంద్రబాబుకు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు**



**అమరావతి,డిసెంబర్ 25 :** ఒకప్పటి ఐటి మ్యాన్ నేటి ఎఐ మ్యాన్ చంద్రబాబు నాయుడు అంటూ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు కురిపించా రు. ఎన్‌డిఎ కన్వీనర్‌గా చంద్రబాబు దార్శని కతను ప్రదర్శించారని అన్నారు. రాజధాని అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. మనందరీ ముఖ్య నేత అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరణకు సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొనటం ఆనందంగా ఉంది.. హిందీలో అమ్మనీ మా అంటారు కానీ మధ్యప్రదేశ్ లో మాత్రం మామా మిగతా2లో...

## పరిపాలనా దక్షత..

# ఉన్నత విలువలు

**● అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత ● 101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి**




**హైదరాబాద్,డిసెంబర్ 25 :** దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# కీలక పరిణామం

**● నిందితులందరినీ పిలిచి విచారించిన సిట్ ● పెన్‌డ్రైవ్ డేటా ఆధారంగా ప్రశ్నల వర్షం**



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి, అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలోనే ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీల ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమీ తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరం చూశామన్నారు. కొంతమంది అబద్దాలు ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

(మొదటి పేజీ తరువాయి)

ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగి ంపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు తెలుగు రాష్ట్రాల్లోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సతీమణి భారతి, తల్లి విజయమ్మ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మెదక్ చర్చిలో ఏటా ప్రత్యేక ప్రార్థనలు జరుగతాయి. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణ మంతా కిక్కిరిసిపోయింది. చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చ్‌లలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చ్‌లలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్ఐ, సీయోను, పెంతెకొస్తు చర్చ్‌లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్‌లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముదుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా సిద్ధిపేటలో ఆనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు.గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్‌ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

# కర్నాటకలో ఘోర బస్సు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళ్తున్న బస్సను లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. 48వ జాతీయ రహదారిపై బెంగళూరు వెళ్తున్న లారీ డివైడర్‌ను ఢీకోని అవతలివైపు ఎదురుగా వస్తున్న ప్రైవేటు స్లీపర్ కోచ్ బస్సును ఢీకోట్టింది. డీజిల్ ట్యాంక్ లీకవడంతో బస్సుకు వెంటనే మంటలంటుకున్నాయి. చూస్తుండగానే బస్సు మంటల్లో కాలిపోయింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

# ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

**భువనేశ్వర్,డిసెంబర్ 25 :** ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణెశిశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పు÷-లలెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెశిష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చె÷-లలెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం.హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

# 370 రద్దుతో కాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాంలోనే ఢిల్లీ మెట్రో ప్రారంభమెంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుందని అన్నారు. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవుతున్నాయని అంటూ... మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసిందని అన్నారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు. కాగా, సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో 230 కోట్ల రూ.ల ఖర్చుతో నిర్మితమైన రాష్ట్ర ప్రేరణా స్థల్ జాతీయ స్మారక సముదాయంలో అటల్ బిహారీ వాజ్‌పేయితో పాటు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల ఆదర్శాలకు అనుగుణంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంద్ బెన్ పాల్గొన్నారు.

# ఒకప్పటి ఐటి మ్యాన్.. నేటి ఎఐ మ్యాన్

(మొదటి పేజీ తరువాయి)

అంటూ రెండు సార్లు స్మరించుకుంటారని శివరాజ్ సింగ్ అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి గురించి అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆయన ప్రసంగాలు విని ఎప్పటికైనా ఈ నవ యువకుడు దేశ ప్రధాని అవుతాడని జోస్యం చెప్పారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాన్ తెలిపారు. పార్టీలు వస్తాయి పోతాయి కానీ దేశం ముఖ్యం, దేశ భక్తి ముఖ్యం అన్న నినాదం అటల్ జీ ది.. దేశ భద్రత విషయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీకి పూర్తి సహకారం వాజ్ పేయి అందించారు.. కానీ, నేను ఇందిరా మనవడు రాహుల్ గాంధీ మాత్రం భద్రత విషయంలో మోడీనీ ప్రశ్నిస్తూ ప్రత్యర్థి దేశాలకు మద్దతు ఇస్తున్నట్లుగా ఉంది.. మొదటిసారి ప్రధానిగా అవకాశం దక్కించుకున్న అటల్ జీ తన పదవినీ కాపాడుకునేందుకు రాజకీయ విలువల్ని వదలలేదని శివరాజ్ సింగ్ పేర్కొన్నారు. అయితే, రెండవ సారి ప్రధానిగా అటల్ జీ అవకాశం దక్కించుకున్న తర్వాత ఆయన చంద్రబాబుతో రాజకీయ సంబంధాలే కాకుండా ఆత్మీయ సంబంధం కలిగి ఉన్నాడని శివరాజ్ సింగ్ అన్నారు. అటల్ జీ- చంద్రబాబు భాగస్వామ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెట్టింది.. నేడు మోడీ- చంద్రబాబు నాయకత్వంలో విభజన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది అన్నారు. చంద్రబాబు ఎన్‌డిఏ కన్వీనర్ గా విజయవంతంగా కూటమినీ నడిపిన రథ సారథి అన్నారు.

# పరిపాలనా దక్షత..ఉన్నత విలువలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్,డిసెంబర్ 25 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ గురువారంతో ముగియ నుండటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్. అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్ రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# బీజేపీ మరో కీలక నిర్ణయం నీటి ప్రాజెక్టులపై అధ్యయనానికి సిద్ధం

**హైదరాబాద్, డిసెంబరు25 :** తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక కమిటీ వేసి ప్రాజెక్టులను సందర్శించనున్నారు టీబీజేపీ నేతలు. తెలంగాణ అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు షాకింగ్ కామెంట్స్ చేశారు.కేంద్ర ప్రభుత్వంపై నెపం.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని కాషాయ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటీపీ రాజకీయాలు తెలంగాణలో చెల్లదంటూ స్పష్టం చేశారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై నెపం పెడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో క ృషా? జలాల్లో 299 టీఎంసీల నీటి కోసం ఒప్పందం చేసింది ఎవరనీ ప్రశ్నల



వర్షం కురిపిస్తున్నారు కమలం పార్టీ నేతలు. తెలంగాణకు నీటి వాటాలో అన్యాయం చేసింది కేసీఆరేనని ఆరోపిస్తున్నారు. కేసీఆర్‌వి ఓటీపీ రాజకీయాలు.ఇన్నాళ్లు ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి ఓటీపీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇప్పుడు తెలంగాణకు సరైన నీటి వాటా తీసుకురావడంలో విఫలం అవుతోందని మండిపడ్డారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గతంలో క ృషా? నీటిని తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇదే అంశంపై తమ వాదనను బలంగా వినిపిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికే నీటి వాటాలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని బీజేపీ నేతలు ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై సమగ్ర సమాచారం అందిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు

# రేవంత్‌రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడు

**సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని, క ృషా? గోదావరి నీళ్లు దోపిడికి గురవుతూ హక్కులకు భంగం వాటిలోతోందని, సమైక్యాంధ్రలో మాదిరిగానే దోపిడీ మొదలైందని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అదేందని అడిగిన వారిపై ఎదురుదాడికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనుభవం లేదని కేసీఆర్ ఏదైనా చెబితే పాజిటివ్‌గా తీసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ లక్ష మందితో సభపెడితే క ృషా? జలాలపై శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. బనకచర్లపై కూడా అంతే నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఎదిరించి ఉద్యమం చేపడతామంటే దిగి వచ్చారని అన్నారు. క ృషా? నదికి చంద్రబాబు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నడని, ఇరిగేషన్ మంత్రి అవగాహన లోపంతో, తెలివి తక్కువ తనంతో 40 టీఎంసీలకు ఒప్పుకొని ఉత్తరం రాసిండని చెప్పారు.90 టీఎంసీల నీటిని మహబూబ్‌నగర్ రంగారెడ్డిలకు అందించేందుకు గతంలో 27 వేల కోట్లు ఖర్చుపెట్టామని, మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయకుండా 40 టీఎంసీలకు ఒప్పుకుని మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసింద్రని జగదీశ్ రెడ్డి అన్నారు.



కేసీఆర్ గంటపాటు నీళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించాడని, ఎవరిపై విమర్శ చేయలేదని చెప్పారు. చంద్రబాబు, నరేంద్ర మోడీ రాష్ట్రాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు.మోడీ, చంద్రబాబులు రేవంత్‌రెడ్డి అవసరమని, ప్రజలకు అవసరం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. మోదీ, చంద్రబాబుల కోసం ప్రజల గొంతు ఎండబెడతామంటే ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్.. ప్రభుత్వం తోలు తీస్తా అన్నారని, స్ట్రీట్ ఫెలోస్ గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి తాము కూడా నోటికొచ్చినట్లు మాట్లాడగలమని, కానీ ఆ భాషను తాము మాట్లాడమని అన్నారు. రేవంత్ రెడ్డిది కంపు నోరని, మురికి కాలువ కంపు కంటే అధ్వాన్నమని విమర్శించారు.రేవంత్‌ది ఏ కోశాన కూడా కేసీఆర్ స్థాయి కాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే మాటలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని మాట్లాడాలని, సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలే రేవంత్ రెడ్డిని బండరాళ్లు కట్టి మున్సిపల్ చెత్త పారేసినట్లు మూసిలో పడవేస్తరని అన్నారు. కేసీఆర్‌కు సమాధానం చెప్పలేక బూతు మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. కేసీఆర్ ప్రజల్లోకి వస్తుంటే భయం ఎందుకు..? దమ్ముంటే కేసీఆర్ ప్రశ్నకు సమాధానం చెప్పు అని సవాల్ చేశారు.నువ్వు, నీ పోలీసులు అధికారులతో ఎన్ని పన్నాగాలు పన్నినా టీఆర్ఎస్ సైనికులు అదుతేమైన పోరాటంతో గెలుపొందారని జగదీశ్‌రెడ్డి అన్నారు. 'కేసీఆర్ నీ బండారం బయటపెడతాడని బూతులు మాట్లాడుతున్నవ్.. నువ్వు ఎంత దిగజారినా మేం ఆ స్థాయికి రాము' అని ఎద్దేవా చేశారు. దొంగ రాతలు రాస్తూ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్న మీకు ప్రజల చేతుల్లో శిక్ష పడుతుందని అన్నారు. రేవంత్‌రెడ్డీ కేసీఆర్ ముందు నీ కుప్పి గంతులు మానుకో అని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దివాళా తీస్తున్న పల్లెలు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. రేవంత్ రెడ్డి మాటలు చూసి చిన్న పిల్లలు భయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. తెలంగాణ భవన్‌లో రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి వ్యవహరి స్తున్నతీరు చూసి తెలంగాణ ప్రజలు ఎక్కి ఎక్కి ఏడుస్తున్నారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం దౌర్భాగ్యం. కేసీఆర్ హయాంలో పల్లె, పల్లె పరిశుభ్రతతో కనిపించేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెలు దివాళా తీస్తున్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. గెలిచిన స్థానాలన్నీ మావే అని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. కొత్తగా గెలిచిన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి రండ భాష మాట్లాడాడు. పాన్ షాప్ దగ్గర గుట్కా తినేవాడి కంటే వల్గర్‌గా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. బీఆర్ఎస్ పార్టీ లేకుండా చేస్తా అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ ఎన్ని రాష్ట్రాల్లో గెలిచిందో చెప్పు రేవంత్ రెడ్డి.మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్



పార్టీ రేపో, మాపో కర్ణాటక రాష్ట్రంలో అధికారం కోల్పోయేలా ఉంది. కేసీఆర్ లాంటి పెద్దమనిషి గురించి నీచమైన భాష మాట్లాడాడు. మస్తాన్ మటన్ షాప్ దగ్గర కేసీఆర్ కు ఉద్యోగం ఇస్తా అని అహంకారంతో మాట్లాడుతవా.. ?అసలు నీ బ్రతుకెంత రేవంత్ రెడ్డి. కేసీఆర్ కాలి గోటికి సరిపోవు రేవంత్ రెడ్డి. నువ్వా రేవంత్ రెడ్డి కేసీఆర్‌పైన మాట్లాడేది. పేగులు మెడలో వేసే ఎక్స్ పర్ట్ రేవంత్ రెడ్డి. ఉద్యమకారుడు హరీష్ రావు గురించి మాట్లాడే స్థాయినా నీది రేవంత్ రెడ్డి. నీకంటే ముందు హరీష్ రావు మంత్రి అయ్యాడు. తెలంగాణ ఉద్యమ బుల్లెట్ హరీష్ అన్న. హరీష్ అన్న గురించా నువ్వు మాట్లాడేది రేవంత్ రెడ్డి అని మండి పడ్డారు.ఎన్ఆర్ఐలను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నాడు. .హరీష్ రావు వ్యక్తిత్వం గురించి చూడాలంటే తల పైకి ఎత్తి చూడాలి. కేటీఆర్ తెలంగాణ హీరో, నీ మోహం ఒకసారి అద్దంలో చూసుకో రేవంత్ రెడ్డి .అమెరికాలో ఉండే రేవంత్ రెడ్డి తమ్ముడు బాత్రూంలు కడుగుతున్నాడా..? అమెరికాలో ఉండే ఎన్ఆర్ఐల ను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నాడు. కేటీఆర్ ఆంధ్రలో చదువుకు న్నాడు, తప్పు ఏముంది. నీ బిడ్డను ఆంధ్రా ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఎందుకు ఇచ్చావు మరి. సర్వం ఆంధ్ర అల్లుడికి కట్టబెట్టా వు కదా.తెలంగాణ ఉద్యమ బిడ్డలందరికి తెలంగాణ తల్లి శోభమ్మ. అలాంటి తల్లిని పట్టుకొని నీ అవ్వా అని అంటవ రేవంత్‌రెడ్డి.నీలాంటికుసంస్కారప్రజలు గమనిస్తున్నారన్నారు.

# హైదరాబాద్ లో శిశువుల విక్రయ ముఠా అరెస్ట్

**హైదరాబాద్ :** భాగ్యనగరంలో అక్రమంగా శిశువులను విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను మాదాపూర్ జోన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాకు చెందిన 11 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి ఇద్దరు శిశువులను సురక్షితంగా రక్షించారు.మాదాపూర్ డిసిపి (రీతి రాజ్) తెలిపిన వివరాల ప్రకారం:మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా శిశువులను విక్రయిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో కీలక నిందితుడితో పాటు అతని అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముఠా పనితీరు %-% విచారణలో తేలిన కీలక విషయాలు:ఈ గ్యాంగ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు బీహార్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులతో సంబంధాలు కలిగి ఉండి ఈ అక్రమ దందాను కొనసాగిస్తోంది. ఆర్థికంగా చితికిపోయి, పిల్లల్ని పెంచలేని స్థితిలో ఉన్న కుటుంబాలే ఈ ముఠా ప్రధాన లక్ష్యం.



వారి పరిస్థితులను గమనించి, డబ్బు ఆశ చూపి తక్కువ ధరకే పసిబిడ్డలను కొనుగోలు చేస్తారు. పేద కుటుంబాల దగ్గర తక్కువ మొత్తానికి శిశువులను కొని, సంతానం లేని ధనిక దంపతులకు రూ. 15 లక్షల వరకు అమ్ముతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ వ్యవహారమంతా మధ్యవర్తుల ద్వారా పక్కా ప్లాన్‌తో జరుగుతోంది.ఐవీఎఫ్ ఏజెంట్ ప్రధాన నిందితుడుఈ కేసులో ప్రధాన నిందితుడైన వి. బాబు రెడ్డి, గతంలో ఐవీఎఫ్ ( ఏజెంట్‌గా పనిచేసేవాడు. ఇతను తన పరిచయాలను వాడుకుంటూ ఈ అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నాడు.నిందితులు కొంతకాలం క్రితం గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుండి ఒక శిశువును విక్రయించడానికి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. మరొక శిశువును సిద్దిపేట జిల్లా రాయపోల్ (లేదా రాంపేట) ప్రాంతం నుండి సేకరించినట్లు సమాచారం.శిశు విహార్‌కు పసికందుల తరలింపుసకాలంలో స్పందించిన పోలీసులు శిశువులను కాపాడి, తదుపరి సంరక్షణ కోసం వారిని శిశు విహార్‌కు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో లోతుగా విచారణ జరుపుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని చెట్టుకు కట్టేసి, తొండలు జొరగొట్టాలె

**సిద్ధిపేట:** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని ఆయన విమర్శించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్‌ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారుసీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు



కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు.చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

# ప్రతీ చెరువును పర్యాటక ప్రాంతంలా అభివృద్ధి చేయాలి




**హైదరాబాద్ సిటీ:** ప్రతీ చెరువును ఒక పర్యాటక ప్రాంతంలా అభివ ృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ఆదేశాలిచ్చారు. తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువుల అభివ ృద్ధి పనులను బుధవారం ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పతంగుల పండుగ నాటికి చెరువులను సిద్ధం చేయాలన్నారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం పతంగుల పండుగ నిర్వహిస్తున్నదని, ఈ సారి హైడ్రా అభివ ృద్ధి చేసిన చెరువుల చెంత కూడా ఈ పండుగను జరిపించాలని ప్రభుత్వం నిర?యించిందని తెలిపారు.చెరువులలోకి నేరుగా మురుగు నీరు చేరకుండా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా శుద్ధి జలాలు వచ్చేలా వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇన్‌లెట్లు, ఔట్‌లెట్ల నిర్మాణంతోపాటు పరిసర ప్రాంతాల నుంచి వర్షపు నీరు సులభంగా చెరువులోకి చేరేలా చానల్స్ అభివ ృద్ధి చేయాలని తెలిపారు. చెరువుల వద్ద భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తాగు నీటి వసతితోపాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం



**హైదరాబాద్, డిసెంబర్ 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిచారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నను పిలిచిన సిట్.. వారిని విచారిస్తున్నారు. ఈరోజుతో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగియనుండటంతో అందిరితో కలిపి సిట్ విచారిస్తోంది. ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. నేటితో ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. (శుక్రవారం) 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు.అయితే 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన టైంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

# రైతు జమ్మన్న మృతిపై వదంతులు వ్యాపింపచేయొద్దు



**జోగులాంబ గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లాలోని మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామం రైతు వేదిక వద్ద బుధవారం మధ్యాహ్నం ఉండవల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన రైతు జమ్మన్న వృద్ధాప్య, రక్తపోటు కారణంగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందితే.. దీనిపై పలు వదంతులను వ్యాపింపచేయడం తగదని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.కొన్ని మీడియాల్లో రైతు మృతిపై వచ్చిన వార్తలపై కలెక్టర్ స్పందిస్తూ.. జమ్మన్న పండించిన 23 క్వింటాళ్లతోపాటు ఆయన బంధువు రఘు 120 క్వింటాళ్ల మొక్కజొన్నను తీసుకొని ఈ నెల 20న మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి అతని బంధువు రఘు తీసుకువచ్చారన్నారు.మొక్కజొన్న తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కేంద్రం సమీపంలోనే ఎండబెట్టడం జరిగిందన్నారు. మొక్కజొన్న తేమ 14 శాతం ఉన్నప్పుడు ఈ నెల 23న కేంద్రం ఇంచార్జ్ కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు తర్వాత మొక్కజొన్న ధర చెల్లింపు కోసం బయోమెట్రిక్‌లో వేలి ముద్ర వివరాలు ఇవ్వాలని కేంద్రం నిర్వాహకులు రఘుకు తెలియజేశారన్నారు. దీంతో రఘు ఈ నెల 24న బొంకూరు గ్రామం నుంచి జమ్మన్నను వెంటబెట్టుకొని కలుకుంట్ల గ్రామానికి మధ్యాహ్నం చేరుకున్నారన్నారు.కొనుగోలు కేంద్రం వద్ద జమ్మన్న ఒక గంట సేపు మాత్రమే ఉండడం జరిగిందని, కానీ మీడియాలో జమ్మన్న నాలుగు రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉండాల్సి వచ్చిందనే వార్తల్లో వాస్తవం లేదన్నారు. బుధవారం బొంకూరు నుంచి కలుకుంట్ల రైతు వేదిక వద్దకు రాగానే జమ్మన్నకు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగిందన్నారు. వెంటనే మృతుడి బంధువులు అంబులెన్స్‌ను పిలిపించి జమ్మన్న మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించారన్నారు.

# నల్లగొండ బీజేపీలో భగ్గుమన్న విభేదాలు సర్పంచ్‌లకు సన్మానంపై ఘర్షణ




**నల్గొండ :** నల్గొండ జిల్లాలో బీజేపీ లో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరఫున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది.ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# గిరిజన విద్యార్థులకు గుడ్‌న్యూస్ ఆ నిధులు విడుదల



**అమరావతి, డిసెంబర్ 25:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చప్పింది. గిరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు విడుదల చేసింది ప్రభుత్వం. దీనిపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విషయంలో గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను ఇప్పటికే కూటమి ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.ఇప్పుడు తాజాగా 2025%-%26 విద్యా సంవత్సరంలో ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం రూ.100.93 కోట్లు విడుదల చేశామని.. దీని ద్వారా 59,297 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా గిరిజన విద్యార్థుల విద్య నిలకడగా, సానుకూలంగా, సంతృప్తికరంగా, భయం లేకుండా కొనసాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు.

# శ్రీశైలం టోల్ గేట్ వద్ద భారీగా మాంసం, మద్యం పట్టివేత

**శ్రీశైలం :** కొంతమంది దుర్మార్గులు పరమ పవిత్రమైన శ్రీశైల పుణ్యక్షేత్ర పరిధిలో తప్పుడు పనులు చేయడానికి సిద్ధమయ్యారు. భారీగా మాంసం, మద్యాన్ని క్షేత్ర పరిధిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. టోల్ గేట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే... శ్రీశైలం




టోల్ గేట్ వద్ద చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ ఉన్నారు.ఈ నేపథ్యంలోనే రెండు వందల కేజీల మాంసాహారం పట్టుబడింది. చికెన్, మటన్‌తో పాటు మద్యం కూడా పట్టుబడింది. కొందరు స్థానికులు వీటిని క్షేత్ర పరిధిలోకి తీసుకెలుతుండగా సెక్యూరిటీ సిబ్బందికి పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మద్యం, మాంసంతో పట్టుబడిన బైకులను సెక్యూరిటీ అధికారులు స్టేషనుకు తరలించారు.

# తిరుమలలో భక్తుల కోలాహలం

**తిరుమల :**కలియుగ వైకుంఠం తిరుమల కొండ భక్తులతో కిక్కిరిసిపోయింది. ఏడాది ముగింపు కావడంతో పాటు వరుస సెలవులు రావడంతో శ్రీవారిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో ఎటు చూసినా భక్తుల రద్దీ కనిపిస్తోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి ఉద్యానవనంలోని 9 కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. క్యూలైన్లు



కృష్ణ తేజ సర్కిల్ నుండి అక్టోపస్ సర్కిల్ వరకు కిలోమీటర్ల మేర సాగుతున్నాయి.రద్దీ సాధారణ స్థాయిని మించిపోవడంతో, సర్వదర్శనం (ఉచిత దర్శనం) కోసం ఏకంగా 30 గంటల సమయం పడుతోంది. ఈ పరిస్థితిని గమనించిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. భక్తుల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, మధ్యాహ్నం 3 గంటల నుండి సర్వదర్శనం క్యూలైన్‌లోకి భక్తులను అనుమతించడం తాత్కాలికంగా నిలిపివేశారు. దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు రేపు ఉదయం 6 గంటల తర్వాతే తిరిగి క్యూలైన్ల వద్దకు రావాలని టీటీడీ సూచిస్తోంది.కేవలం తిరుమల కొండ పైనే కాకుండా, కింద అలిపిరి వద్ద కూడా పరిస్థితి తీవ్రంగా ఉంది. అలిపిరిలో సర్వదర్శనం టోకెన్ల కోసం భక్తులు వేల సంఖ్యలో ఎగబడటంతో టోకెన్లు దొరకక కొంత గందరగోళం నెలకొంది. వాహనాల తనిఖీ కేంద్రం వద్ద కూడా గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. తలనీలాలు సమర్పించే చోట, వసతి గదుల కౌంటర్ల వద్ద మరియు లడ్డూ ప్రసాద కేంద్రాల వద్ద కూడా భక్తులు సుదీర్ఘ క్యూలైన్లలో వేచి ఉండాల్సి వస్తోంది.మున్ముందు వైకుంఠ ద్వార దర్శనం కూడా ప్రారంభం కానుండటంతో ఈ రద్దీ మరో 10 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాబట్టి తిరుమల ప్రయాణాన్ని ప్లాన్ చేసుకునే భక్తులు ఈ రద్దీని గమనించి, తగిన జాగ్రత్తలతో రావాలని అధికారులు కోరుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులతో వచ్చే వారు మరింత ఓపికతో ఉండాలని సూచిస్తున్నారు.

# బాబోయ్ చలి తెలుగు రాష్ట్రాల్లో వచ్చే 3 రోజులు వాతావరణం ఎలా ఉంటుంది

**అమరావతి :**అమ్మో చలి.. స్వెట్టర్లు ఆగడం లేదు. బ్లాంకెట్లు, దుప్పట్లు కప్పుకున్నా.. వణుకు తగ్గట్లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పడిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు. రెండు వారాలుగా తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. తీవ్రమైన చలితో పాటు




విపరీతంగా కురుస్తోన్న మంచు.. వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఉదయం 8 కాదు కదా.. 10 గంటలైనా బయటకు రాలేని పరిస్థితి. డిసెంబర్ మొదటి నుంచీ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. మున్ముందు టెంపరేచర్స్ అత్యంత కనిష్టానికి పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వచ్చే 4 రోజులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని, జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ విశ్లేషణ %-% వాతావరణ హెచ్చరికలు :హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా తూర్పు %-% ఈశాన్య దిశ నుండి వీస్తున్నవి.. దీని ప్రభావంతో ఈరోజు, రేపు మరియు ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3ళీ%జ% నుండి 4ళీ%జ% తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది.

# పిన్నెల్లి సోదరులకు రిమాండ్ పొడిగింపు

**నరసరావుపేట, డిసెంబర్ 25:** జంట హత్యల కేసులో వైసీపీ నేతలు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృషా?రెడ్డితోపాటు ఆయన సోదరుడు పిన్నె వెంకటరామిరెడ్డికి జనవరి 7వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. గురువారం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న వీరిని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ వర్చువల్‌గా విచారించారు. అనంతరం వారి రిమాండ్‌ను పొడిగించారు. 2025, మే 24వ తేదీన పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఏ6గా పిన్నెల్లి రామకృషా?రెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిన్నెల్లి సోదరులు హైకోర్టును ఆశ్రయించారు.



అందుకు హైకోర్టు నిరాకరించింది. దీనిని సవాల్ చేస్తూ.. వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారువీరి ముందస్తు బెయిల్‌పై కోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఇరువైపులా వాదోపవాదాలు జరిగాయి. అనంతరం పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయేందుకు రెండు వారాల గడువు వారికి సుప్రీంకోర్టు విధించింది. డిసెంబర్ 11వ తేదీ చివరి రోజు కావడంతో.. ఆ రోజు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో లొంగిపోయారు. అనంతరం వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దాంతో వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ రిమాండ్ నేటితో అంటే డిసెంబర్ 25వ తేదీతో ముగియనుంది. దాంతో వారిని వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. దీంతో మరో 14 రోజుల పాటు వారికి కోర్టు రిమాండ్ విధించింది.

# వాజ్‌పేయి స్ఫూర్తితో మోదీ అద్భుతమైన పాలన చేస్తున్నారు

**అమరావతి, డిసెంబరు25 :** దివంగత మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి ఆహార్యం, రూపం, గొప్ప వ్యక్తిత్వం, అన్నీ ఆదర్శప్రాయమని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. 1942లో స్వతంత్ర సేనానిగా ఆయన ప్రయాణం మొదలైందని ప్రస్తావించారు. దేశంలో కొత్త రాజకీయ సాంస్కృతిక చైతన్యం తేవాలని వాజ్‌పేయి పని చేశారని పేర్కొన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీతో కలిసి అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ప్రజల కోసం పోరాటాలు చేసి వాజ్‌పేయి జైలుకు కూడా వెళ్లారని తెలిపారు. పార్లమెంట్‌లో అడుగుపెట్టి తొలి ప్రసంగంలోనే అందరినీ ఆకట్టుకున్నారని చెప్పుకొచ్చారు. అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర ముగింపు సభ ఇవాళ(గురువారం) వెంకటపాలెం వద్ద నిర్వహించారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, నారాయణ, సత్యకుమార్ యాదవ్, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించారు పీవీఎన్ మాధవ్.'వాజ్‌పేయి జయంతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించారు. ఏపీ రాజధాని అమరావతిని ఆదర్శ రాజధానిగా నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అటువంటి అమరావతిలో వాజ్‌పేయ్ తొలి విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. 13 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహా ఆవిష్కరణకు చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లు రావడంతో ఈ కార్యక్రమానికి మరింత వన్నెతెచ్చింది.



చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్ ఇద్దరూ నాలుగు సార్లు సీఎంగా ఉండటం విశేషం. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తరలి రావడం ఆనందంగా ఉంది. ఈ విగ్రహ ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా మంత్రి నారాయణ సహకరించారు. నేను చిన్ననాటి నుంచి వాజ్‌పేయిను చూసే సౌభాగ్యం కలిగింది. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా నేడు ఆయన శతజయంతిని నిర్వహించడం ఆనందం కలిగించింది. ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని తెలియ చెప్పాం.ఈ కార్యక్రమాల గురించి చంద్రబాబుకు చెప్పగానే. సంతోషం వ్యక్తం చేసి.. పూర్తిగా సహకారం అందించారు. కూటమి పార్టీల నేతలంతా భాగస్వామ్యం కావాలని టెలిఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు.వాజ్‌పేయి విగ్రహాల ఆవిష్కరణ, యాత్రలకు సహకారం అందించాలని చెప్పిన సీఎం చంద్రబాబుకు నా ధన్యవాదాలు. అమరావతిలో మేమే ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చంద్రబాబు ఆరోజే మాకు చెప్పారు' అని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్‌సుపరిపాలన కేంద్రం ఏర్పాటు చేయాలి'మేము విగ్రహంతో పాటు, స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరగానే అంగీకరించారు. సచివాలయం, అసెంబ్లీకి వెళ్లే ఉద్యోగులు, పాలకులు అందరూ వాజ్‌పేయిను స్మరిస్తూ వెళ్లే విధంగా వెంకటపాలెం కూడలిలో వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేశారు. సుపరిపాలన కేంద్రాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని సీఎంను కోరుతున్నాం. రాజకీయాల్లోకి రావాలన్నా, ప్రజాప్రతినిధి కావాలన్నా.. ఈ కేంద్రం ద్వారా విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ విధమైన కేంద్రాలు ఉన్నందున, మన అమరావతిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి. ఆనాడు నెహ్రూ కూడా భావి భారత ప్రధానిగా వాజ్‌పేయిను అభివరి?ంచారు. ఇందిరా ఎమర్జెన్సీ రోజుల్లో 19 నెలలు జైలులో ఉండి పోరాటం చేశారు. దేశంలో కాంగ్రెస్ యేతర పక్షాలను ఏకం చేసి అధికారంలోకి తీసుకు వచ్చారు. జనతా ప్రయోగం నిష్ప్రయోజనం కావడంతో.. బీజేపీని 1980 ఏప్రిల్ 6న ఏర్పాటు చేశారు. కమలం అంటే.. సింబల్ కాదు.. దాని వెనుక ఎన్నో సిద్ధాంతాలు ఉన్నాయి.. ఒక్కో రేఖ ఒక్కో విధానానికి చిహ్నం. సంస్కృతి ఆధారంగా దేశం నిర్మాణం కావాలని వాజ్‌పేయి తపించారు. దేశంలో మహాత్మాగాంధీ చెప్పిన విధంగా, అంత్యోదయ, సర్వోదయ పేరుతో చిట్టచివరి వ్యక్తికి ఫలాలు అందేలా చర్యలు తీసుకున్నారు' అని పీవీఎన్ మాధవ్ తెలిపారు.

# కేంద్రమంత్రి శివరాజ్‌ను ఇంటికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 25:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ (గురువారం) ఉదయం చేరుకున్నారు. తన నివాసానికి రావాల్సిందిన కేంద్రమంత్రిని సీఎం ఆహ్వానించారు. ఈ మేరకు ఉదయం సీఎం నివాసానికి చేరుకున్ని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం మరికొద్ది సేపట్లో ఇరువురు కలిసి అమరావతికి బయలుదేరి వెళ్లనున్నారు. రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో మాజీ ప్రధాని వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని సీఎం, కేంద్రమంత్రి ఆవిష్కరించనున్నారు. అక్కడే వాజ్‌పేయి స్మృతి వనం ఏర్పాటుకు ప్రభుత్వం భూమిని కేటాయించిన విషయం తెలిసిందే.మరోవైపు ఈరోజుతో అటల్ మోదీ సుపరిపాలన యాత్ర ముగియనుంది. బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో ఈనెల 11 న ధర్మవరంలో ఈ యాత్ర ప్రారంభమైంది. ఇందులో భాగంగా



రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో సుపరిపాలన యాత్ర ద్వారా వాజ్‌పేయి విగ్రహాలను నేతలు ఆవిష్కరించారు. అలాగే ఈరోజు ఏపీ రాజధాని అమరావతిలోని వెంకటపాలెం సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద ముగింపు సభ జరుగనుంది.వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా నేడు 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఆయన పేరుతో ఏర్పాటు చేసిన స్మృతి వనాన్ని ప్రారంభించనున్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పీవీఎన్ మాధవ్ కలిసి వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం ముగింపు సభలో అతిథులు ప్రసంగించనున్నారు.

# అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుపై ఈ 4 జిల్లాల్లో భూసేకరణకు గెజిట్

**అమరావతి :** అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఇప్పటికే నాలుగు జిల్లాలకు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఓఆర్ఆర్ ప్రాజెక్టు కోసం భూసేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రచురించింది. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు వచ్చే వారం కేంద్రానికి పంపనున్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్ జిల్లాకు కూడా గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుంది. ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్లు రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించే పనిని ప్రారంభించారు. రైతులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేయడానికి ఇది ఒక అవకాశం. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని చూస్తోంది. ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను (వివరాల ప్రాజెక్టు నివేదిక) కేంద్ర మంత్రివర్గం ఆమోదించేలోపు భూసేకరణ ప్రక్రియను ముగించాలని లక్ష్యంగా పెట్టుకుంది.అమరావతి ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) 189.90 కిలోమీటర్ల పొడవుతో ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల మీదుగా నిర్మాణం జరగనుంది. ఈ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు కోసం ఐదు జిల్లాల్లోని 23 మండలాల్లో 97 గ్రామాల్లో భూసేకరణ చేపట్టాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో భాగంగా, తెనాలి సమీపంలోని నందివెలుగు నుంచి కాజ వరకు 17.5 కిలోమీటర్ల ఆరు వరుసల లింక్ రోడ్.. నారాకోడూరు నుంచి గుంటూరు శివారులోని బుడంపాడు వరకు 5.5 కిలోమీటర్ల నాలుగు వరుసల మరో లింక్ రోడ్ కూడా నిర్మిస్తారు. మొత్తం ప్రాజెక్టు 212.60 కిలోమీటర్లు. ఈ ఓఆర్ఆర్ కోసం భూసేకరణ 140 మీటర్ల వెడల్పుతో చేస్తున్నారు. ఇందులో ఆరు వరుసల రోడ్డుతో పాటు, ఇరువైపులా చెరో రెండు వరుసల సర్వీస్ రోడ్లు కూడా ఉంటాయి. ఈ భారీ ప్రాజెక్టుతో రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. వాహనాలు నగరంలోకి రాకుండానే ప్రయాణించవచ్చు.. సమయం ఆదా అవుతుంది. ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. ఈ ఓఆర్ఆర్ నిర్మాణం వల్ల ఐదు జిల్లాల అభివృద్ధికి కూడా ఊతం



లభిస్తుంది. పరిశ్రమలు, వ్యాపారాలు పెరిగే అవకాశం ఉంది. భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పరిహారం విషయంలో కూడా న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇస్తున్నారు.మొత్తం 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 52 కోర్టు హాల్స్‌తో హై కోర్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. 2,4,6 వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయని అన్నారు. 8వ అంతస్తుల్లో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుందని, మొత్తం 45000 టన్నుల స్టీల్‌ను భవనానికి వాడుతున్నామని వెల్లడించారు. 2027 చివరికి హై కోర్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు ఆలస్యం అయ్యాయని అన్నారు.అమరావతి ఓఆర్ఆర్‌కు సంబంధించి కేంద్రం ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్టీఆర్ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. ఇక్కడి రెవెన్యూ అధికారులు భూముల వివరాలను కి అందజేశారు. ఈ వివరాలను ఉన్నతాధికారులు పరిశీలించిన తర్వాత, ఎన్టీఆర్ జిల్లాలో కూడా భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఇప్పటికే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన పల్నాడు జిల్లాలో, జాయింట్ కలెక్టర్ భూ యజమానుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. ఏలూరు జిల్లాలో కూడా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల జాయి ంట్ కలెక్టర్లు వచ్చే వారం నోటిఫికేషన్ జారీ చేసి, 21 రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. కొన్ని ప్రాంతాల్లో 140 మీటర్ల కంటే ఎక్కువ వెడల్పుతో భూసేకరణకు గెజిట్ నోటిఫికే షన్ జారీ చేశారు. రోడ్డు మార్గం (ఎలైన్‌మెంట్) ప్రకారం, కొన్ని సర్వే నంబర్లలో మొత్తం భూమిని, మరికొన్నింటిలో కొంత భాగా న్ని సేకరించాల్సి ఉంటుంది. అయితే, ఆ సర్వే నంబర్లన్నింటినీ గెజిట్‌లో పేర్కొంటున్నారు. ఈ భూసేకరణ ప్రక్రియలో భూ యజమానులు తమ అభ్యంతరాలను సకాలంలో తెలియజే యాలని అధికారులు సూచిస్తున్నారు.జాయింట్ కలెక్ట ర్లు రైతులు, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, లిఖితపూర్వ కంగా వివర ణ ఇచ్చిన పెగ్ మార్కింగ్ చేయిస్తారు. ఈ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్లు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. వారికి రాతపూర్వకంగా సమాధానం చెప్పిన తర్వాతే భూమిని కొలవడానికి రంగం సిద్ధం చేస్తారు. భూమిని కొలిచేటప్పుడు, కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్గం (ఎలైన్‌మెంట్) ప్రకారమే చేస్తారు. జీపీఎస్ అనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, భూమి యొక్క ఖచ్చితమైన స్థానాలను గుర్తిస్తారు. రోడ్డు కోసం 140 మీటర్ల వెడల్పులో, దాని మధ్య ఇరువైపులా 70 మీటర్ల చొప్పున గుర్తులు (పెగ్స్) పెడతారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోయిస్టులు మృతి



**భువనేశ్వర్, డిసెంబర్ 25:** ఒడిశా కంధమాల్ జిల్లా బెలెర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మా అటవీ ప్రాంతంలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ ఒడిశా స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ () నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో కూంబింగ్ నిర్వహించారు. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టి.. ఎస్‌ఓజీ పోలీసుల మీదకు కాల్పులు జరిపారు. దాంతో వారు సైతం ఎదురు కాల్పులకు దిగారు. ఇరువైపులా హోరాహోరీగా కాల్పులు జరిగాయి.

ఈ ప్రాంతంలో రెండు మృతదేహాలను భద్రతా సిబ్బంది కనుగొన్నారు. మృతులు ఏసీఎం బారి అలియాస్ రాకేష్ రాయ్‌గడ్ ప్లాటూన్ సభ్యుడు అమృతగా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రాంతంలో మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉందని ఎస్‌ఓజీ సిబ్బంది పేర్కొంటున్నారు.దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం కేంద్రం ఆపరేషన్ కగార్ అమలు చేస్తోంది. దీంతో ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలతోపాటు స్థానిక పోలీసులు కూంబింగ్ ద్వారా దండకారణ్యంలో జల్లెడపడుతున్నారు. ఈ నేపథ్యంలో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మరణించారు. వేలాది మంది అరెస్ట య్యారు. పలువురు సీనియర్ మావోయిస్టులు సైతం లొంగిపోయారు. అయితే ఛత్తీస్‌గఢ్‌లో నిరంతరాయం గా కూంబింగ్ జరుగుతోంది.దీంతో మావోయిస్టులు సరిహద్దులోని రాష్ట్రాలకు తరలి పోతున్నారు. అలా ఒడిశాలోకి భారీగా మావోయిస్టులు చొరబడ్డారు. మరోవైపు లొంగిపోయే మవోయిస్టులకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అందిస్తున్న నజరానా కంటే.. 10 శాతం అధికంగా ఇస్తామని ఒడిశా ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడిన కేవలం కొన్ని గంటల్లోనే 22 మంది మావోయిస్టులు మల్కాన్‌గిరి జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా వారందరికి కలిపి రూ. 2 కోట్ల మేర రివార్డును అందజేశారు.

2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులు నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కేంద్ర తీసుకుంటున్న పటిష్టమైన చర్యల వల్ల మావోయిస్టులు దాదాపుగా తగ్గిపోయారు.

# పదవుల కంటే పార్టీ కార్యకర్తగా ఉండటమే ఇష్టం



**కర్ణాటక :** కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం, పదవుల కంటే పార్టీ కార్యకర్తగా ఉండటమే తనకు ఎంతో విలువనిస్తుం దన్నారు. 'అధికారం లేదా పదవి కంటే నేను పార్టీ కార్యకర్తగానే ఉండాలనుకుంటున్నాను. అది నాకు శాశ్వతం. అలా ఉండటమే నాకు ఇష్టం. నేను 1980 నుంచి పార్టీ కార్యకర్తగానే ఉన్నాను. గత 45 ఏండ్లుగా నిరంతరం పార్టీ కోసమే కష్టపడి పనిచేస్తున్నాను' అని అన్నారు. ఢిల్లీలోని కరా?టక భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ డీకే ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పదవికి సంబంధించి అధికార భాగస్వామ్య ఒప్పందం గురించి అడగ్గా.. 'మా మధ్య ఏం చర్చలు జరిగాయో నేను వెల్లడించలేను. రాష్ట్రంలో మేము కలిసి ఓ బృందంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. ఇందుకోసం పార్టీలోని ప్రతి కార్యకర్త తీవ్రంగా కృషి చేశారు. హైకమాండ్ మాకు స్వేఛనిచ్చింది. మాకు అండగా ఉంటున్న కరా?టక ప్రజలకు మేము రుణపడి ఉంటాము. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని డీకే వివరించారు.

# నిన్ను పెళ్లి చేసుకుంటాను కానీ నాకు పాకిస్థాన్‌ను కట్నంగా ఇవ్వాలి



**ఢిల్లీ:** అద్భుతమైన వాగ్దాటి కల్గిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. వాజ్‌పేయి జీవితంలోని ఒక మరపురాని సంఘటనను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా ఒక పాకిస్థాన్ మహిళ వేసిన వివాహ ప్రతిపాదనకు వాజ్‌పేయి తనదైన శైలిలో ఇచ్చిన కౌంటర్ ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.కాశ్మీర్ అడిగిన మహిళ.. పాకిస్థాన్‌నే కోరిన అటల్! ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. వాజ్‌పేయి పాకిస్థాన్ పర్యటనలో ఉన్నప్పుడు ఎదురైన ఆసక్తికర అనుభవాన్ని పంచుకున్నారు. వాజ్‌పేయి అనర్గళ ప్రసంగాలకు ముగ్ధురాలైన ఒక పాకిస్థాన్ మహిళా జర్నలిస్ట్.. ఆయన వద్దకు వచ్చి ఒక వింత ప్రతిపాదన పెట్టింది. "నేను మిమ్మల్ని వివాహం చేసుకుంటాను.. కానీ దానికి బదులుగా మీరు మాకు కశ్మీర్‌ను ఇచ్చేస్తారా?" అని ఆమె ప్రశ్నించింది. దానికి అటల్ జీ ఏమాత్రం తడబడకుండా చిరునవ్వుతో స్పందిస్తూ.. "నేను నిన్ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధమే.. కానీ నాకు కట్నం కింద మొత్తం పాకిస్థాన్ కావాలి" అని బదులిచ్చారు. ఈ దెబ్బతో ఆ మహిళ నోరు మూతపడటమే కాకుండా.. కాశ్మీర్ విషయంలో భారతదేశం ఎంత కచ్చితంగా ఉందో ఆయన తన వాక్చాతుర్యంతో స్పష్టం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను కూడా ఆకట్టుకునేలా, హుందాతనం కోల్పోకుండా విమర్శలు చేయడంలో వాజ్‌పేయికి ఆయనే సాటి అని రాజ్‌నాథ్ కొనియాడారు.వాజ్‌పేయి కేవలం రాజకీయ నాయకుడే కాదు.. ఒక గొప్ప కవి, రచయిత కూడా. ఆయన నాలుకపై సాక్షాత్తు సరస్వతీ దేవి కొలువై ఉంటుందని బీజేపీ కార్యకర్తలు నమ్ముతుంటారు. పార్లమెంటులో ఆయన ప్రసంగం మొదలైతే ప్రత్యర్థులు సైతం మౌనంగా వినాల్సిందే. తన జీవితాంతం బ్రహ్మచారిగా ఉన్న వాజ్‌పేయి.. తన కాలేజీ మిత్రురాలైన రాజ్‌కుమారి కౌల్ కుమార్తె నమితను దత్తత తీసుకున్నారు. ఆయన మరణానంతరం అంత్యక్రియలను సైతం నమితా కౌలే నిర్వహించి ఒక గొప్ప కూతురిగా తన బాధ్యతను నెరవేర్చారు. పార్టీ విస్తరణను చూసి "నా కుటుంబం పెద్దదవుతోంది" అని మురిసిపోయిన మహోన్నత నేత ఆయన. నేడు ఆయన జయంతి వేడుకల సందర్భంగా దేశం ఆ మహనీయుని స్మరించుకుంటోంది.

# ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్



**న్యూఢిల్లీ:** ఒడిశాలోని కంధమాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా.. వీరిలో కేంద్ర కమిటీ సభ్యుడు గణేష్ కూడా హతమైనట్లు ప్రకటించారు. 2026 నాటికి దేశంలో నక్సలి జాన్ని సమూలంగా నిర్మూలిస్తామని అమిత్ షా మరోసారి ఉద్ఘాటించారు. ఒడిశాను మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు.గురువారం నాడు ఒడిశాలోని కంధమాల్ జిల్లాలోని గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉనికి ఉన్నట్లు భద్రతా బలగాలకు సమాచారం అంది ంది. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు, ప్రత్యేక బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఓ చోట మావోయిస్టులకు, పోలీసులకు మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు అక్కడికక్కడే చనిపోయారు. మావోయిస్టుల వద్ద నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు ప్రకటించారు.ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన ఆరుగురిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు-ాక హనుమంతు అలియాస్ గణేష్ కూడా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం నిర్ధారించింది. కాగా, గణేష్ స్వస్థలం నల్లగొండ జిల్లాలోని చండూర్. గణేష్‌పై రూ. 1.10 కోట్ల రివార్డు ఉంది. గణేశ్ గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్నారు. హోదాల్లో పనిచేసిన ఆయన మావోయిస్టుల బలం పెంచడం కోసం ఎంతో కృషిచేశారు.

# ఇకపై సైనికులూ ఇన్‌స్టాగ్రామ్ వాడొచ్చు రక్షణశాఖ అనుమతి



**ఢిల్లీ:** భారత సైనికులు ఇన్‌స్టాగ్రామ్ వినియోగించడంపై కఠిన వైఖరి అవలంబిస్తూ వస్తున్న భారత రక్షణ శాఖ .. తాజాగా ఈ నిబంధ్నలను కాస్త సడలించినట్లు సమాచారం. ఇక నుంచి సైనికులు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలను ఉటం కిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు వెల్లడించాయి. అయితే ఇన్‌స్టా వినియోగానికి అనుమతించినా అందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు తెలుస్తోంది.తాజా సవరణలకు సంబంధించి అన్ని సైనిక యూనిట్లకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ మార్గదర్శకాలు పంపించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. కేవలం సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే సైనికులు ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించాలని, పోస్టులు చేయడం, కామెంట్లు పెట్టడం, షేరింగ్, మెసేజ్‌లకు రియాక్ట్ అవడం వంటివి చేయకూడదనే కఠిన ఆంక్షలు మార్గదర్శకాల్లో ఉన్నట్లు తెలిసింది. అంటే సైనికులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించవచ్చు కానీ.. అందులో ప్రతిస్పందించేందుకు అనుమతి ఉండదు. ఇవే నిబంధనలు ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ లాంటి ఇతర మాధ్యమాలకు కూడా ప్రస్తుతం అమల్లో ఉన్నాయి.సైనికులు, సైనికాధికారులు తమ ఖాతాల్లో తప్పుదోవ పట్టించే పోస్టులు, నకిలీ సమాచారం ఉన్నట్లయితే వాటిని తక్షణమే సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రక్షణ శాఖ మార్గదర్శకాల్లో పేర్కొన్నట్లు సమాచారం. వీపీఎన్‌లు, నకిలీ వెబ్‌సైట్లు, వెబ్ ప్రాక్సీలు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపయోగించవద్దని సైనికులను మరోసారి హెచ్చరించారు. డిజిటల్ అవగాహన, దేశ భద్రత మధ్య సైనికులు సమతూకంగా ఉండాలని ఈ మార్గద ర్శకాల్లో పేర్కొన్నట్లు తెలిసింది. సైనికులు సోషల్ మీడియాను వినియోగించడంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయనున్నట్లు డిఫెన్స్ మినిస్ట్రీ తెలిపిందని మీడియా కథనాల్లో పేర్కొన్నారు.

# బైక్‌ను ఢీకొట్టిన రైలు ఇద్దరు పిల్లలతో సహా ఐదుగురు మృతి



**లక్నో:** రైల్వే క్రాసింగ్ వద్ద బైక్‌ను రైలు ఢీకొట్టింది. దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు పిల్లలతో సహా ఐదుగురు ఈ ప్రమాదంలో మరణించారు. పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 24న సాయంత్రం వేళ ఇద్దరు పిల్లలతో సహా ఐదుగురు వ్యక్తులు బైక్‌పై వెళ్తున్నారు. రౌజా రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే క్రాసింగ్ దాటుతుండగా లక్నో వైపు నుంచి వస్తున్న ప్యాసింజర్ రైలు ఆ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో దానిపై ఉన్న ఇద్దరు పిల్లలతో సహా ఐదుగురు మరణించారు.కాగా, మృతులు లఖింపూర్ జిల్లాలోని వంకా గ్రామానికి చెందిన వారని పోలీసులు తెలిపారు.40 ఏళ్ల సేథ్‌పాల్, 38 ఏళ్ల భార్య పూజ, నాలుగు, ఆరేళ్ల వయస్సున్న ఇద్దరు పిల్లలు, సేథ్‌పాల్ బావ అయిన 45 ఏళ్ల హరి ఓంగా మృతులను గుర్తించారు. నిగోహి గ్రామంలోని హరి ఓం ఇంటికి వెళ్లిన ఆ కుటుంబం ఆయనతో కలిసి వంకా గ్రామానికి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ల్యాబ్‌లో ప్రయోగాలు చేసే 'ఏఐ' ఏజెంట్ – ఐఐటీ పరిశోధకుల ఆవిష్కరణ




**ఢిల్లీ:** కృత్రిమ మేధస్సు (ఏఐ)తో పనిచేసే సెర్చ్ ఇంజిన్ 'ఛాట్ జీపీటీ' గురించి మనకు తెలుసు. దాన్ని మనం ప్రశ్నలు అడుగుతుంటే సమాధానాలు ఇస్తుంటుంది. ఒకవేళ ఏదైనా భౌతికమైన పనిని చేయమని 'ఛాట్ జీపీటీ'కి చెబితే ఏమవుతుంది ? ఆ పనిని అది అస్సలు చేయలేదు. ఈ లోపాన్ని అధిగమించే దిశగా ప్రపంచంలోనే తొలిసారిగా ఐఐటీ ఢిల్లీకి చెందిన పరిశోధకులు ముందడుగు వేశారు. లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం) అనే సాఫ్ట్‌వేర్‌తో ఏఐ సెర్చ్ ఇంజిన్లు పనిచేస్తుం టాయి. మన పరిశోధకులు దాదాపు ఏడాది పాటు శ్రమించి ప్రాంప్ట్ ఇవ్వగానే భౌతికమైన పనులనూ చేయగల లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను ఆవిష్కరించారు. దీనికి 'ఐలా' (ఏఐఎల్ఏ) అని పేరు పెట్టారు. ఇది ల్యాబ్‌లో అచ్చం ఒక సైంటిస్టులా పనిచేస్తూ, అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపులతో మెటీరియల్స్ సైన్స్ టెస్టులు, ప్రయోగాలను నిర్వహిస్తోంది. ఐలాను ఎలా అభివృద్ధి చేశారు ? ఇది ఏయే పనులు చేయగలదు ? ఎంత కచ్చితత్వంతో చేయగలదు చిన్నతరహా యూనివర్సిటీలు, ఆస్పత్రులు, ఎంఎస్ఎంఈలకు దీనివల్ల ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది ఈ కథనంలో తెలుసుకుందాం.ఏఐ విప్లవానికి 'ఐలా'తో కొత్తబాటఐఐటీ దిల్లీలోని యార్డీ స్కూల్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన పరిశోధకులు సత్తా చాటారు. ఏఐ విప్లవాన్ని కొత్త పుంతలు తొక్కించే సరికొత్త బాటను వారు కనుగొన్నారు. ఐఐటీ దిల్లీలోని స్కూల్ ఆఫ్ ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్‌లోని పీహెచ్‌డీ స్కాలర్ ఇంద్రజీత్ మండల్, యార్డీ ఏఐ స్కూల్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎన్.ఎం. అనూప్ కృష్ణన్, మెటీరియల్స్ సైన్స్ ప్రొఫెసర్ నిత్యానంద్ గోస్వామి, పరిశోధకులు జితేంద్ర సోని, జాకిలతో కూడిన టీమ్ 'ఐలా' (ఏఐఎల్ఏ) అనే ఏఐ ఏజెంట్‌ను అభివృద్ధి చేసింది. 'ఐలా' అంటే 'ఆర్టిఫీషియల్లీ ఇంటెలీజెంట్ ల్యాబ్ అసిస్టెంట్' అని అర్థం. దీన్ని తయారు చేసిన టీమ్‌లో డెన్మార్క్‌కు చెందిన ఆల్బోర్గ్ యూనివర్సిటీకి చెందిన మోర్టెన్ ఎం స్మెడ్‌స్కేర్, జర్మనీలోని లీబ్నిజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోటోనిక్ టెక్నాలజీకి చెందిన కాత్రిన్ వోంద్రాజెక్, జర్మనీలోని జెనా విశ్వవిద్యాలయానికి చెందిన లోథర్ వోంద్రాజెక్ కూడా ఉన్నారు.'ఐలా' ఏం చేస్తుంది ?మెటీరియల్ సైన్స్‌కు సంబంధి ంచిన ల్యాబ్‌లో ప్రయోగాలు చేయడం అంటే ఆషామాషీ విష యం కాదు. ఇందుకోసం నిపుణులకు చాలా ఓపిక, ఏకాగ్రత, శ్రద్ధ అవసరం. మెటీరియల్ సైన్స్ ప్రయోగాలకు మూలస్తంభం అత్యాధునిక 'ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్' (ఏఎఫ్ఎం). ఇన్నేళ్లు శ్రమించి నిపుణుడిగా మారిన వ్యక్తి కూడా, ఈ మైక్రోస్కోప్‌ను టెస్టు/ప్రయోగం కోసం సిద్ధం చేసుకోవడానికి గంటల కొద్దీ టైం తీసుకుంటాడు. ఇకపై ఇంత టైం వేస్ట్ కాదు. 'ఐలా' ఏఐ ఏజెంట్‌ను 'ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్'తో లింక్ చేశాక, నిపుణు డు ఒక్క ప్రాంప్ట్‌ను ఇస్తే చాలు. ఆ వెంటనే ప్రయోగానికి/టెస్టుకు అవసరమైన కోడ్‌ను ఐలా రాస్తుంది. తనతో కనెక్ట్ అయి ఉన్న మైక్రోస్కోపును ఆపరేట్ చేయడం మొదలుపెడుతుంది. ప్రయోగం/టెస్టు పూర్తయ్యాక, అందులోని డేటాను సైతం తానే సేకరిస్తుంది. ఆ డేటా ప్రకారం వెల్లడయ్యే ఫలితాలను స్వయంగా విశ్లేషిస్తుంది. ఫలితంగా నిపుణుల శ్రమ తగ్గుతుంది. విలువైన టైం, డబ్బు ఆదా అవుతాయి.100 ప్రయోగాల్లో 80 సక్సెస్"ఐలా ఏఐ ఏజెంట్‌ను ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్‌తో లింక్ చేసి మేం గత ఏడాది వ్యవధిలో దాదాపు 100 విభిన్న ప్రయోగాలు చేశాం. వాటిలో 80 ప్రయోగాలు సక్సెస్ అయ్యాయి. విభిన్న రకాల లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌లను ఉపయోగించి ఐలా పనితీరును అంచనా వేశాం. ఐలా స్వయంప్రతిపత్తితో పనిచేయగలదని మా ప్రయోగాల్లో తేలింది. ఐలా ఏఐ ఏజెంట్‌లోని సాఫ్ట్‌వేర్‌లో దాదాపు 4వేల పేజీల మాన్యువల్‌లు ఉన్నాయి. మనం ప్రాంప్ట్ ఇవ్వగానే, అది మాన్యువల్‌లోని అన్ని నిబంధనలను చదు వుతుంది. ఆ తర్వాతే ప్రయోగాన్ని/టెస్టును మొదలుపెడుతు ంది. అచ్చం ఒక సైంటిస్టులా బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా ప్రయోగంలోని ఒక్కొక్క స్టెప్‌ను పూర్తి చేస్తుంది. ప్రయోగం నిర్వహించే క్రమంలో ఏదైనా అనుమానం వస్తే, వెంటనే నిపుణుడికి తగిన సూచనలను పంపుతుంది. ఆ సూచనలను బట్టి నిపుణుడు సముచిత ప్రాంప్ట్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. తద్వారా ఆ ప్రయోగంలో భాగంగా ఉన్న విలువైన పరికరాలు దెబ్బతినే ముప్పు తప్పుతుంది. ఆటోమేషన్ టెక్నాలజీ ద్వారా 'ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్'తో ఏదైనా టెస్ట్ నిర్వహిస్తే ఫలితాలు తప్పుగా వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎందుకంటే ఆటోమేషన్ టెక్నాలజీలో ప్రయోగ నిర్వహణ నిబంధనలు ముందస్తుగా నిర్ణయమై ఉంటాయి. కానీ ఐలా ఏఐ ఏజెంట్ ప్రయోగం జరిగే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా ఒక మనిషిలా అప్పటికప్పుడు స్పందిస్తుంది. అందుకే ఇది విశ్వసనీయమైన, కచ్చితమైన ఫలితాలను ఇవ్వగలదు" అని ఐఐటీ దిల్లీలోని స్కూల్ ఆఫ్ ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్‌లోని పీహెచ్‌డీ స్కాలర్ ఇంద్రజీత్ మండల్ తెలిపారు.

# జలాంతర్గామి నుంచి అణ్వాయుధ సామర్థ్యమున్న కే-4 క్షిపణి పరీక్ష



**న్యూఢిల్లీ:** భారత్ మరో కీలక క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. అణ్వాయుధ సామర్థ్యం ఉన్న కే-4 క్షిపణిని జలాంతర్గామి నుంచి ప్రయోగించింది. సుమారు 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే న్యూక్లియర్ మిస్సైల్‌ను న్యూక్లియర్ సబ్‌మెరైన్ నుంచి పరీక్షించారు. ఐఎన్ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి కే-4 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించారు. విశాఖపట్నం తీరంలోని బంగాళాఖాతంలో అణుశక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాట్ నుంచి ఈ మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.కాగా, గత ఏడాది ఐఎన్ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి తొలిసారి కే-4 క్షిపణిని పరీక్షించారు. తాజాగా రెండోసారి ఈ మిస్సైల్ టెస్ట్ నిర్వహించారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) కే-4 క్షిపణిని అభివృద్ధి చేసింది. అణుశక్తితో నడిచే జలాంతర్గాముల్లో మోహరించేందుకు ఈ క్షిపణులను పరీక్షిస్తున్నారు.

# షేక్ హసీనాకు షాకిచ్చిన యూనస్ సర్కార్



**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్‌రాజకీయాల్లో సంచలనాలు నమోదవుతు న్నాయి. మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో 2026 ఫిబ్రవరిలో జరగనున్న జాతీయ పార్లమెంటరీ ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఆ పార్టీకి లేదని యూనస్ సర్కార్ స్పష్టం చేసింది. పార్టీ కార్యకలాపాలపై ఉన్న నిషేధం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు యూనుస్ మీడియా కార్యదర్శి షఫీకుల్ ఆలం ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.అవామీ లీగ్ రాజకీయ కార్యకలాపాలను ప్రభుత్వం ఇప్పటికే నిషేధించింది. ఎన్నికల కమిషన్ ఆ పార్టీ రిజిస్ట్రేషన్‌ను కూడా రద్దు చేయడంతో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను ఆ పార్టీ కోల్పోయింది. అవామీ లీగ్ నాయకులపై ప్రస్తుతం అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్‌లో విచారణ జరుగుతోంది. ఈ విచారణలు పూర్తయ్యే వరకు ఆ పార్టీపై నిషేధం కొనసాగుతుందని ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో వెల్లడించింది.అవామీ లీగ్‌పై నిషేధం విధించటంపై ఆందోళన వ్యక్తంచేస్తూ అమెరికాకు చెందిన పార్లమెంటు సభ్యులు బంగ్లా ప్రభుత్వానికి రాసిన లేఖపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు షఫీకుల్ ఆలం సమాధానం ఇచ్చారు. తాను ఆ లేఖ చూడలేదని, ఆ విషయం తనకు తెలియదని షఫీకుల్ ఆలం చెప్పారు. అవామీలీగ్ కార్యకలాపాలపై నిషేధం విధించటంతోపాటు ఎన్నికల సంఘం ఆ పార్టీ గుర్తింపును రద్దు చేసినందున వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేయలేదని ఆయన స్పష్టం చేశారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి







తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాడని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్థాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

# మహారాష్ట్రలో అదుపుతప్పిన కారు

**ప్రమాదంలో నలుగురు మహిళల మృతి**

**మృతులను కాగజ్‌నగర్ వాసులుగా గుర్తింపు**



**కాగజ్‌నగర్,డిసెంబర్ 25:** క్రిస్మస్ పండగ పూట దేశంలో పెను విషాదలు చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజున కర్ణాటకలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 17 మంది మృతి చెందిన ఘటన జరిగి కొన్ని గంటలు కూడా గడవక ముందే... అటు మహారాష్ట్రలో మరో ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యం కోసం వెళ్లి వస్తున్న వారిని మృత్యువు కబళించింది. వైద్యం నిమిత్తం మహారాష్ట్ర వెళ్లిన ఓ పేద కుటుంబం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తెలంగాణ రాష్ట్రం కొమురం భీం జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా దేవాడ దగ్గర ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ జాకీర్ కుటుంబ సభ్యులు, తమ బంధువులతో కలిసి వైద్యం కోసం మహారాష్ట్ర నాగపూర్‌లోని ఓ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యం చేయించుకున్న అనంతరం తిరిగి సొంతూరుకు బయలుదేరిన సమయంలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. రేవాడ సమీపంలోని ఓ బ్రిడ్జ్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారిలో నలుగురు మహిళలు మృతి చెందారు. మృతులు సల్మా బేగం, శబ్రీమ్, ఆప్జా బేగం, సహారగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ కుటుంబంలోని నలుగురు చనిపోవడంతో కాగజ్‌నగర్‌లో విషాదం నెలకొంది.

# బోల్తాపడ్డ విహారయాత్ర స్కూల్ బస్సు




**స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు**

**జడ్చర్ల,డిసెంబర్25:** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మరికల్ లోని మణికంత జూనియర్ కాలేజీకి చెందిన బస్సు విహారయాత్రకు వెళుతుండగా బోల్తా పడింది. హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్లేందుకు కాలేజీకి చెందిన బస్సులో ప్రయాణిస్తున్నారు.

ఈ క్రమంలో బాలా నగర్ వద్ద హైదరాబాద్-బెంగళూరు హైవేపై ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# అటల్ బాటలో మోదీ 'రిఫామ్ ఎక్స్‌ప్రెస్'




అజాత శత్రువు, భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్‌బిహారీ వాజ్‌పేయి శతజయంతి సంవత్సరం పూర్తవుతున్న సందర్భమిది. భారతదేశంలో సుపరిపాలనకు మార్గదర్శనం చేసిన ఆయన ఐదేళ్లపాటు ప్రధానమంత్రిగా కొనసాగిన తొలి కాంగ్రెసేతర రాజకీయవేత్త. ప్రజాసంక్షేమంపై శ్రద్ధ, దేశ భద్రతపై రాజీలేని విధానంతోపాటు సంస్కరణల విషయంలో పూర్తి నిబద్ధతతో దేశాన్ని పాలించారు. సంకీర్ణ సర్కారును నడుపుతూనే వివిధ రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేశాయి. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా వాజ్‌పేయి బాటలోనే నడుస్తూ 'సుపరిపాలన'ను సంస్కరణల ద్వారా ఆచరణలో చూపిస్తున్నారు.మూడోసారి అధికారంలోకి వచ్చాక మోదీ సర్కారు సంస్కరణల విషయంలో మరింత స్పష్టమైన విధానంతో పనిచేస్తోంది. 'వికసిత్ భారత్%-%2047' లక్ష్యాలను చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తోంది. ఈ ఏడాదిలోనే క్రీడలు, మినరల్ ఎక్ఛేంజ్, పోర్ట్స్, వైద్యం మొదలైన రంగాల్లో సుమారు 20 కీలకమైన బిల్లులను తీసుకొచ్చింది. ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 10 కీలక బిల్లులు తీసుకురాగా, ఎనిమిది బిల్లులు ఉభయసభల ఆమోదం పొందాయి. ఈసారి సమావేశాల్లో ఉపాధి కల్పన, అణుశక్తి, బీమా, పన్నుల హేతుబద్ధత, దీర్ఘకాల ఆర్థిక స్థిరత్వం తదితర అంశాలపై బిల్లులను పార్లమెంటు ముందుకు తీసుకొచ్చింది. వచ్చే రెండు దశాబ్దాలపాటు దేశానికి ఏమేం అవసరమో గుర్తించి.. దేశహితం కోసం వాటిని చట్టరూపంలోకి తీసుకొచ్చింది. ఇవి కాకుండా.. 'రిపీలింగ్ అండ్ అమెండింగ్ బిల్%-%2025' ద్వారా.. 1886 నాటి ఇండియన్ ట్రామ్ వేస్ బిల్ వంటి దాదాపు 70 కాలం చెల్లిన చట్టాలను కూడా తొలగించింది.వాజ్‌పేయి హయాంలో గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. 2001లో 'సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన' పథకాన్ని తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, ఆహార భద్రతకు బాటలు వేశారు. ఆ తర్వాత 'ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన' ద్వారా గ్రామాలకు అనుసంధానం పెంచారు. వాజ్‌పేయి సంపూర్ణ గ్రామ స్వరాజ్య స్వప్నాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మోదీ సర్కారు వికసిత్ భారత్%-%గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ గ్రామీణ్%-%2025 బిల్లు (జీ రామ్ జీ)ను తీసుకొచ్చింది. ఉపాధి హామీ, నైపుణ్యం, జీవనోపాధి, కార్మికులకు గౌరవప్రదమైన జీవనాన్ని కల్పించడం ద్వారా వికసిత భారత్ నిర్మాణానికి బాటలు వేసేలా ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లుకు రూపకల్పన చేసింది. ఈ పథకంలో ఉన్న 100 రోజుల పనిదినాలను 125కు పెంచి భరోసా ఇచ్చింది. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి 15 రోజుల్లోగా పని తప్పనిసరిగా కల్పించాలని, లేదంటే వారికి పరిహారం అందించాలని స్పష్టం చేసింది. చట్టం అమల్లో పారదర్శకత తీసుకొచ్చేందుకు సాంకేతికత వినియోగాన్ని తప్పనిసరి చేసింది. చెల్లింపులకు సంబంధించి బయోమెట్రిక్ ధ్రువీకరణ, ప్రణాళికల తయారీ, నిర్వహణ కోసం జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగం, పనిని ట్రాక్ చేసేందుకు మొబైల్ అప్లికేషన్‌ను ఈ చట్టం తప్పనిసరి చేసింది. కొత్త చట్టంలో ఉపాధి హామీతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో గ్రామాల్లో నీటి సంరక్షణ, సాగునీటి సౌకర్యాల మెరుగు, అటవీకరణ పెంచడం, గ్రామీణ రహదారులు, పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, ధాన్యం నిల్వ కేంద్రాల వంటి మౌలిక వసతులు చేపట్టవచ్చు. దీంతో గ్రామీణ కార్మికులకు జీవనోపాధి మెరుగుపడి, వ్యవసాయ రంగానికి మేలు జరగనుంది.వాజ్‌పేయి హయాంలో అంతర్జాతీయ ఒత్తిడులను లెక్కచేయకుండా భారతదేశం అణుపరీక్షలను నిర్వహించింది. "భారత్ ఇప్పుడు అణ్వస్త్రదేశం. భారతదేశ భద్రతకు, ఆత్మనిర్భరతకు ఈ ప్రయోగం అత్యవసరం" అని అప్పుడు వాజ్‌పేయి పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితో మోదీ సర్కారు అణు ఇంధన రంగంలో మరింత పురోగతి సాధించేందుకు శాంతి (ద సస్టేనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫామింగ్ ఇండియా) బిల్లు%-%2025ను తీసుకొచ్చింది. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుదుత్పత్తి, 2070 నాటికి కర్బన ఇంధన వినియోగం నిలిపివేత లక్ష్యంగా ఈ బిల్లును రూపొం దించారు. కఠినమైన, భద్రతాపరమైన నిబంధనల పరిధిలో.. అణు ఇంధన రంగంలో ప్రైవేటు సంస్థలు పనిచేసేందుకు ఈ బిల్లు బాటలు వేసింది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ దిశలో భవిష్యత్ విద్యుత్ అవసరాలను పూర్తిచేసేందుకు ఈ బిల్లు ఉపయుక్తం కానుంది.పోటీ ప్రపంచంలో ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ, సెమీకండక్టర్ల తయారీ మొదలైన అధునాతన సాంకేతికతల వినియోగానికి నిరంతర, నాణ్యమైన విద్యుత్ అవసరం. అణువిద్యుత్‌తోనే ఇది సాధ్యం. అందుకే ఈ రంగంలో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. అణుశక్తి చట్టం%-%1962, అణు నష్టానికి పౌర బాధ్యత చట్టం%-%2010లను రద్దు చేయడం ద్వారా, అంతర్జాతీయ అణుశక్తి పర్యావరణ వ్యవస్థ సహకారాన్ని పొందుతూ దేశీయ అణుశక్తిని మరింత బలోపేతం చేసుకునే దిశగా ఈ బిల్లు ఉపయోగపడుతుంది. ఈ ప్రయత్నంలో ఒకవేళ ఏమైనా ఇబ్బందులు తలెత్తితే, నష్టనివారణ కోసం 'న్యూక్లియర్ లయబిలిటీ ఫండ్'ను ఏర్పాటు చేసింది.అందరికీ బీమా భరోసా ఉండాలనేది బీజేపీ ఆలోచన. వాజ్‌పేయి ప్రభుత్వం 1999లో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్ (ఐఆర్‌డీఏ)ను తీసుకొచ్చింది. బీమా రంగంలో ప్రైవేటు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు (26శాతం) బాటలు వేస్తూనే ఓ చట్టబద్ధమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇప్పుడు మోదీ సర్కారు అందరికీ బీమా, అందరికీ రక్ష (బీమా సవరణ) బిల్లు%-%2025ను తీసుకొచ్చింది. దీంతో బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74 నుంచి 100శాతానికి పెంచడం ద్వారా అంతర్జాతీయంగా అవలంబిస్తున్న పద్ధతులు అమల్లోకి వస్తాయి. బీమా కంపెనీల మధ్య పోటీ పెరుగుతుంది. తద్వారా బీమా కవరేజ్ పెరిగి, ప్రీమియం తగ్గుతుంది. దీంతో మారుమూల ప్రాంతాల వారు కూడా బీమా చేయించుకునే వీలు కలుగుతుంది.వాజ్‌పేయి ప్రభుత్వం వైద్య రంగంలో ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చేసింది. తద్వారా మారుమూల ప్రాంతాల్లోనూ మెరుగైన వైద్యసేవలకు బాటలు వేసింది.

TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మీరు మీ దేశం కోసం, త్రివర్ణ పతాకం గౌరవం కోసం ఆడుతున్నారు

**• ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు**

గురువారం జరిగిన సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందరు తల్లిదండ్రులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. 2014కి ముందు క్రీడా విభాగంలో ,జట్టు ఎంపికలో ఉన్న అవకతవకలు ఇప్పుడు ముగిశాయని ఆయన అన్నారు. ఇప్పుడు పేద కుటుంబాల పిల్లలు కూడా కష్టపడి పని చేయడం ప్రతిభ ద్వారా ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ నైపుణ్యాలను ప్రోత్సహించడానికి నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్'లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, నగరాల నుంచి గ్రామాల వరకు అన్ని నేపథ్యాల ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొనడం దాని పరిధి, ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. 'ఈ ఉత్సవం యువత నిర్మాణం ద్వారా జాతి నిర్మాణం అనే మంత్రానికి బలమైన స్తంభంగా మారుతోంది. సంసద్ క్రీడా ఉత్సవం ద్వారా దేశం వేల మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లను పొందుతోంది. క్రీడల నుంచి నేర్చుకునే క్రీడా స్ఫూర్తి, గెలుపు ఓటములకు మించి, సమర్థులైన, క్రమశిక్షణ కలిగిన యువతను సృష్టించడంలో సహాయపడుతుంది. అటువంటి యువతే దేశ భవిష్యత్తును నిర్మిస్తారు. ఈ ఉత్సవం సమాజ ఆలోచనలను మార్చడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది' అని ప్రధానమంత్రి అన్నారు.' దేశంలోని మారుమూల ప్రాంతాల నుంచి చాలా ఉదాహరణలు వస్తున్నాయి, ఇవి మొత్తం దేశానికి స్ఫూర్తినిస్తున్నాయి. ఎక్కడో ఒక వికలాంగ క్రీడాకారిణి సవాళ్లను చిన్నగా చేయడం ద్వారా ఉన్నత శిఖరాలను తాకుతోంది, ఎక్కడో ఒక మైదానంలో ఒక కుమార్తె తన కలలను నెరవేర్చుకోవడంలో బిజీగా ఉంది. సంసద్ స్పోర్ట్స్ ఫెస్టివల్ అటువంటి క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశాన్ని



కల్పిస్తోంది ' అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. గతంలో పిల్లలు ఆడుకోవడానికి తిట్టే సమాజంలో మార్పు ఒక దశాబ్దంలోనే సాధ్యమైందని, ఇప్పుడు తల్లిదండ్రులు ఆటలాడటం జీవితాన్ని నాశనం చేయదని గ్రహించారని, పిల్లలు క్రీడలలో పురోగతి సాధించడం ద్వారా తమ కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం గ్రామం ,సమాజం విధిని మార్చగలరని ఆయన అన్నారు.' 2014 కి ముందు క్రీడల పేరుతో క్రీడా శాఖ, జట్టు ఎంపిక మౌలిక సదుపాయాలలో జరిగే అవకతవకలు ఆగిపోయాయి. పేద కుటుంబాల పిల్లలు కూడా చిన్న వయస్సులోనే ఉన్నత స్థాయికి చేరుకోగలరు. నిన్న, పదిహేను-ఇరవై ఏళ్ల యువకుడు క్రీడా మైదానంలో సెంచరీ సాధించాడు; కొందరు 32 బంతుల్లో, మరికొందరు 40 బంతుల్లో. ఇదే వారి బలం. మన యువత ఆడటానికి మరిన్ని వేదికలను అందిస్తున్నాము. ఖేలో ఇండియా, సంసద్ ఖేల్ మహోత్సవ్ వివిధ ఆటల ద్వారా ప్రతిభావంతులను గుర్తిస్తున్నారు. మన దేశంలోని రెండో మూడో టైర్ నగరాల్లో కూడా ప్రపంచ స్థాయి క్రీడా సౌకర్యాలు నిర్మితమవుతున్నాయి.' అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. 2014 కి ముందు దేశ క్రీడా బ్జడెట్ 1,200 కోట్ల కంటే తక్కువగా ఉండేదని, ఇప్పుడు అది 3,000 కోట్లకు మించి ఉందని ఆయన అన్నారు. ÷క్షఖా (టా÷-గ్గ÷ట్ ఒలింపిక్ పోడియం) పథకం ద్వారా అ÷-లథెట్లకు నెలకు 25,000 నుంచి 50,000 వరకు సహాయం అందుతున్నదని ఆయన అన్నారు. 'ఈ ప్రయత్నాలన్నీ ప్రయోజనాలను అందిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో, మన అ÷-లథెట్లు అసాధారణంగా బాగా రాణించారు. వారు టోక్యో ఒలింపిక్స్‌లో ఏడు పతకాలు, పారిస్ పారాలింపిక్స్‌లో 29 పతకాలు గెలుచుకోవడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. ఆసియా క్రీడల్లో 100కి పైగా పతకాలు గెలుచుకోవడం ద్వారా మేము మా అత్యుత్తమ ప్రదర్శనను సాధించాం. భారత అ÷-లథెట్లు ప్రపంచ క్రీడా పటంలో దేశానికి కొత్త గుర్తింపును అందిస్తున్నారు' అని ఆయన అన్నారు. 2030లో అహ్మదాబాద్‌లో కామన్వెల్త్ క్రీడలకు భారతదేశం ఆతిథ్యం ఇస్తుందని, యువతకు గొప్ప వేదికగా నిలిచే భారతదేశాన్ని ప్రపంచం చూస్తుందని ఆయన అన్నారు. 2036లో అతిపెద్ద క్రీడా కార్యక్రమం అయిన ఒలింపిక్స్‌ను నిర్వహించడానికి భారతదేశం కూడా కృషి చేస్తోందని, ప్రస్తుతం 10 లేదా 12 సంవత్సరాల వయస్సు గల యువకులు అక్కడ భారతదేశం ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన అన్నారు. మనం వారిని కనుగొని, పెంపొందించి, జాతీయ వేదికపైకి తీసుకురావాలి, సంసద్ ఖేల్ మహోత్సవ్ ఇందులో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.'ఈ రోజు నేను దేశంలోని ప్రతి ఆటగాడికి చెప్పాలనుకుంటున్నాను, మీరు మీ విజయం కోసం మాత్రమే ఆడడం లేదు. మీరు మీ దేశం కోసం, త్రివర్ణ పతాక గౌరవం కోసం ఆడుతున్నారని అన్నారు.

# ఇంగ్లాండ్ కొత్త కోచ్‌గా రవిశాస్త్రి



ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఘోర ఓటమి ఇంగ్లాండ్ క్రికెట్లో పెను భూకంపాన్ని సృష్టిస్తోంది. కేవలం 11 రోజుల్లోనే 3-0తో సిరీస్‌ను కోల్పోవడంతో ప్రస్తుత హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రిని ఇంగ్లాండ్ కోచ్‌గా నియమించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇంగ్లాండ్ జట్టుకు కొత్త ఆలోచనా విధానం అవసరమని మాజీ ఇంగ్లీష్ స్పిన్నర్ మాంటీ పనేసర్ అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టును ఎలా ఓడించాలో రవిశాస్త్రికి బాగా తెలుసని ఆయన పేర్కొన్నారు. 'ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై మానసికంగా, శారీరకంగా, వ్యూహాత్మకంగా ఎలా దెబ్బతీయాలో తెలిసిన వ్యక్తి కావాలి. రవిశాస్త్రికి ఆ అనుభవం ఉంది. ఆయనే ఇంగ్లాండ్ తదుపరి హెడ్ కోచ్ కావాలని నేను భావిస్తున్నాను.' - మాంటీ పనేసర్ఆస్ట్రేలియాలో రవిశాస్త్రి సాధించిన విజయాలు అసాధారణం. ఆయన పర్యవేక్షణలో భారత జట్టు ఆస్ట్రేలియాలో రెండు చారిత్రాత్మక టెస్ట్ సిరీస్‌లను గెలుచుకుంది. 2018-19లో 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. 2020-21లో 2-1తో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. ఈ రికార్డులే ఇప్పుడు రవిశాస్త్రిని ఇంగ్లాండ్ కోచ్ రేసులో నిలబెడుతున్నాయి.బ్రెండన్ మెకల్లమ్ ప్రవేశపెట్టిన దూకుడుగా ఆడే 'బాజ్‌బాల్' విధానం ఆరంభంలో విజయాలను అందించినా, కీలకమైన సమయాల్లో విఫలమవుతోంది. 2024 నుంచి ఇంగ్లాండ్ 12 టెస్టుల్లో గెలిచి, 13 టెస్టుల్లో ఓడిపోయింది. ముఖ్యంగా ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్ల ముందు ఈ వ్యూహం పారకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తన పదవి గురించి వస్తున్న వార్తలపై మెకల్లమ్ స్పందిస్తూ.. అది తన చేతుల్లో లేదని తేల్చి చెప్పారు. 'నా పని నేను చేసుకుంటూ పోతాను. ఈ సిరీస్ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం. కానీ నేను కోచ్‌గా కొనసాగుతానా లేదా అనేది నిర్ణయించాల్సింది మేనేజ్‌మెంట్' అని ఆయన పేర్కొన్నారు. యాషెస్ ఘోర పరాజయం తర్వాత ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. మరి రవిశాస్త్రి నిజంగానే ఇంగ్లాండ్ కోచ్ బాధ్యతలు చేపడతారా అన్నది వేచి చూడాలి.

# కోహ్లీపై ఎనలేని అభిమానం !



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆటను చూసేందుకు అభిమానులు చెట్లెక్కారు. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్ కోహ్లీ దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. బుధవారం బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్స్ మైదానం వేదికగా ఆంధ్ర జట్టుతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున విరాట్ కోహ్లీ బరిలోకి దిగాడు. తన ఫామ్‌ను కొనసాగిస్తూ శతకంతో చెలరేగాడు. 101 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 131 పరుగులు చేసాడు. గత ఐదు వన్డే మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీకి ఇది మూడో శతకం కావడం గమనార్హం. లిస్ట్-ఏ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ 330 ఇన్నింగ్స్‌ల్లో 58 శతకాలు నమోదు చేశాడు. సచిన్ 60 సెంచరీల రికార్డ్‌కు రెండు శతకాల దూరంలో నిలిచాడు. విరాట్ కోహ్లీ శతకంతో ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో సీనియర్ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ నయా రూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగాడు. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగాల్సిన ఈ మ్యాచ్‌కు కర్ణాటక ప్రభుత్వం అనుమతివ్వలేదు. ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు మృతి చెందడంతో ప్రేక్షకుల సమక్షంలో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించకుండా కర్ణాటక ప్రభుత్వం నిషేధం విధించింది. కనీసం 2-3వేల మంది ప్రేక్షకుల సమక్షంలో మ్యాచ్ నిర్వహించేందుకు అనుమతివ్వాలని కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ విజ్ఞప్తిని కూడా ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో విరాట్ కోహ్లీని చూసేందుకు భారీగా అభిమానులు తరలి వస్తారని, భద్రత కల్పించలేమని స్పష్టం చేస్తూ అనుమతికి నిరాకరించింది. దాంతో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో ఈ మ్యాచ్ నిర్వహించారు. ఈ మైదానంలోకి ప్రేక్షకులను అనుమతించలేదు. ఈ మ్యాచ్‌కు ప్రత్యక్ష ప్రసారం కూడా లేదు. దాంతో విరాట్ కోహ్లీ ఆటను చూసేందుకు అభిమానులు.. ఈ స్టేడియం సమీపంలో ఉన్న చెట్లను ఎక్కారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. చె÷-లటెక్కిన అభిమానం అంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# రోహిత్ శర్మ సూపర్ సెంచరీ



స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ విజయ్ హజారే తొలి మ్యాచ్‌లోనే సెంచరీ బాదాడు. సోమవారం జైపూర్ వేదికగా సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 62 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. 237 పరుగుల లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ 94 బంతుల్లో 155 పరుగులు చేశాడు. ఇందులో 18 ఫోర్లు, 9 సిక్స్‌లు ఉన్నాయి. రోహిత్ భారీ సెంచరీతో చెలరేగడంతో ముంబయి 30.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి టా÷-గ్గ÷ట్‌ను ఛేదించింది. భారీ సెంచరీతో మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ దక్కింది. దాదాపు ఏడేళ్ల తర్వాత విజయ్ హజారే మ్యాచ్‌లో బరిలోకి దిగిన హిట్‌మ్యాన్ తొలి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించడం విశేషం. కాగా, రోహిత్ లిస్ట్ ఏ వన్డే కెరీర్‌లో అతడికి ఇదే వేగవంతమైన సెంచరీ. ఇంతకుముందు 2023లో బంగ్లాదేశ్‌పై రోహిత్ 63 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇప్పటిదాకా లిస్ట్ ఏ కెరీర్‌లో 37 సెంచరీలు సాధించాడు. తాజా సెంచరీతో హిట్ మ్యాన్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో అంతర్జాతీయ వన్డేల్లో 33 సెంచరీలు కాగా, డొమెస్టిక్ కెరీర్‌లో ఇది నాలుగో శతకం. తొలుత బ్యాటింగ్ చేసిన సిక్కిం నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 236 పరుగులు చేసింది. ఇక ఇదే టోర్నీలో రోహిత్ శర్మ ఇంకో మ్యాచ్ కూడా ఆడనున్నాడు. డిసెంబర్ 26న ఉత్తరాఖండ్‌తో మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ బరిలో దిగనున్నాడు.రోహిత్ ఈ మ్యాచ్‌లో ఆడుతుండడంతో స్టేడియం వద్దకు భారీగా ఫ్యాన్స్ చేరుకున్నారు. 3 వేల మందికి స్టేడియంలో అనుమతి ఇవ్వనున్నట్లు తొలుత నిర్వాహకులు ప్రకటించారు. దీంతో ఏకంగా 10 వేలకుపైగా అభిమానులు మైదానం వద్దకు చేరుకు న్నారు. దీంతో స్టేడియం వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో దాదాపు అందర్నీ లోపలికి అనుమతించారు. రోహిత్ ఆడుతున్నంతసేపూ ఫ్యాన్స్ 'ముంబయి కా రాజా', 'రోహత్, రోహిత్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరోవైపు, ఆంధ్ర- ఢిల్లీ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం శతకంతో అలరించాడు.

# శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది పరుగుల రారాజు

క్రికెట్ చరిత్రలో 2025 ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నుంచి ఆసియా కప్ వరకు టీమిండియా అప్రతిహత విజయాలను అందుకుంది. అయితే ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించింది మాత్రం భారత బ్యాటర్ల అద్భుతమైన సెంచరీలే. ముఖ్యంగా సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను వెనక్కి నెట్టి యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది పరుగుల రారాజుగా నిలిచాడు. 7 సెంచరీలు 2025లో భారత జట్టు తరఫున అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాడిగా శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో నిలిచాడు. మూడు ఫార్మాట్లు కలిపి గిల్ మొత్తం 7 సెంచరీలు సాధించాడు. ఇందులో అత్యధికంగా టెస్టుల్లో 5 సెంచరీలు ఉండగా, వన్డేల్లో 2 సెంచరీలు ఉన్నాయి. గిల్ ఈ ఏడాది ఇంగ్లాండ్‌పై ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు (161, 269) చేసి రికార్డు సృష్టించాడు. 4 సెంచరీలు మరో యువ సంచలనం యశస్వి జైస్వాల్ ఈ ఏడాది 4 సెంచరీలతో రెండో స్థానంలో నిలిచాడు. టెస్టుల్లో తన ఆధిపత్యాన్ని కొనసాగించడమే కాకుండా, 2025లో తన వన్డే



కెరీర్‌లో మొదటి సెంచరీని కూడా నమోదు చేయడం విశేషం. 3 సెంచరీలు కింగ్ కోహ్లీ ఈ ఏడాది టీ20ల నుంచి తప్పుకున్నప్పటికీ, వన్డే ఫార్మాట్‌లో తన విశ్వరూపాన్ని చూపించాడు. మొత్తం 3 అంతర్జాతీయ సెంచరీలు (అన్నీ వన్డేలే) సాధించి ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తన 52వ వన్డే సెంచరీ బాది, సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. 3 సెంచరీలు గాయం నుంచి కోలుకుని జట్టులోకి వచ్చిన కేఎల్ రాహుల్ కూడా ఈ ఏడాది తన సత్తా చాటాడు. టెస్టులు, వన్డేల్లో కలిపి మొత్తం 3 సెంచరీలు బాది నాలుగో స్థానంలో నిలిచాడు. 2 సెంచరీలు టీమిండియా మాజీ సారథి రోహిత్ శర్మ మరియు వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ చెరో 2 సెంచరీలతో ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నారు. రోహిత్ తన అనుభవంతో జట్టుకు అండగా నిలవగా, పంత్ టెస్టుల్లో తన దూకుడైన ఆటతీరుతో శతకాలు సాధించాడు. మొత్తానికి 2025 సంవత్సరం శుభ్‌మన్ గిల్ కెరీర్‌లో అత్యుత్తమ ఏడాదిగా నిలిచింది. ఒకవైపు టెస్టులు, వన్డేల్లో పరుగుల వరద పారించిన గిల్, మరోవైపు టీ20 ఫార్మాట్‌లో మాత్రం ఫామ్ లేమితో జట్టులో చోటు కోల్పోయాడు. అయినప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్, విరాట్‌ల వారసుడిగా గిల్ తన ముద్ర వేయడంలో విజయవంతమయ్యాడు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం



# 'ది రాజాసాబ్' నుంచి క్రిస్మస్ కానుక.. మూడో సాంగ్ ప్రోమో

రెబల్‌స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లెటెస్ట్ చిత్రం 'ది రాజాసాబ్'. హారర్, కామెడిగా ఈ సినిమా రూపొందింది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి చాలానే అప్‌డేట్స్ వచ్చాయి. అవన్నీ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో పెంచేశాయి. తాజాగా ఈ సినిమా నుంచ మరో అప్‌డేట్ వచ్చింది. క్రిస్మస్ కానుకగా.. 'రాజే.. యువరాజే' అంటూ సాగే మెలోడి పాట ప్రోమోని చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలలాగానే ఈ పాట కూడా వెంటనే ఆకట్టుకుంటుంది. అయితే పూర్తి పాటని ఎప్పుడు విడుదల చేస్తారో ప్రకటించలేదు. ఇక ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, మాళవిక మోహన్‌లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. మారుతి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. తమన్ సంగీతం అందించాడు. సంక్రాంతి కానుకగా ఈ సినిమా 2026, జనవరి 9న విడుదల కానుంది.

# అందరి కళ్ళు ఆమెపైనే!

హీరోల సంగతి కాస్త పక్కన పెడితే.. హీరోయిన్లు ఉన్నట్టుండి బరువు పెరుగుతారు. మరొకసారి బక్క చిక్కిపోయి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. అయితే హీరోయిన్లు అందరూ ఇలాగే ఉంటారా అంటే కాదనే చెప్పాలి. కొంతమంది హీరోయిన్స్ మాత్రం తమ శరీరంలో జరిగే అనూహ్య మార్పుల కారణంగా ఉన్నట్టుండి బరువు పెరిగిపోయి అందరిని ఆశ్చర్య పరుస్తారు. ఆ తర్వాత సన్నబడి ఆ కొత్త లుక్కుతో మరోసారి ఆశ్చర్యపరుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అలాంటి వారి జాబితాలోకి ప్రముఖ హీరోయిన్ నివేదా థామస్ కూడా వచ్చి చేరింది. ఒకప్పుడు తన అందంతో నటనతో అందరినీ ఆశ్చర్యపరిచిన ఈమె సడన్ గా 35 చిన్నకథ కాదు అనే సినిమాలో గుర్తుపట్టలేనంతగా.. తల్లి పాత్రలో కనిపించి అందరిని ఆశ్చర్యపరిచింది. బరువు పెరిగిపోయి విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. అలాంటి ఈమె ఇప్పుడు మళ్లీ తన గ్లామర్ టచ్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. స్లీవ్ లెస్ చుడీదార్ ధరించిన ఈమె తన అందంతో కాస్త బరువు తగ్గి స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. ఒక తాజాగా నివేదా థామస్ షేర్ చేసిన ఆ ఫోటోలు అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా పిక్ అప్ ది డే అని అవమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. అలా తన అందంతో మరోసారి వార్తల్లో నిలిచింది నివేదా థామస్. నివేదా థామస్ సినిమాల విషయానికొస్తే.. చివరిగా 35 చిన్న కథ కాదు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు ప్రకటించకపోయినా ఇలా తన లుక్కుతో హాట్ టాపిక్ గా మారింది. 1994 నవంబర్ 2న మద్రాసులో జన్మించిన ఈమె ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్తి చేసింది. పేరుకే తమిళ నటి అయినప్పటికీ ఏకంగా ఆరు భాషలను అనర్గళంగా మాట్లాడగలదు. అలా మలయాళం, తమిళ్ ఫ్రెంచ్, హిందీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించింది. సన్ టీవీలో ప్రసారమైన ప్రముఖ తమిళ సీరియల్ మై డియర్ భూతం లో నటించి బాలనటిగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈమె ఆ తర్వాత నటిగా తన కెరియర్ ను ఆరంభించింది. అలా 2008లో మొదలైన ఈమె నటన ప్రస్థానం 2016 వరకు తమిళ్, మలయాళం చిత్రాలలో నటించింది. ఇక 2017లో తొలిసారి నిన్ను కోరి అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన నివేదా థామస్.. ఆ తర్వాత జై లవకుశ సినిమాలో కూడా నటించింది. ఇక 118, బ్రోచేవారెవరురా, జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ , వకీల్ సాబ్ వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరించింది. ఇక సినిమాలే కాకుండా వెబ్ సిరీస్లలో కూడా నటించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు.. అందరి కళ్ళు ఈమె పైనే అంటూ కూడా కామెంట్లు చేస్తున్నారు.



# 'నారి నారి నడుమ మురారి' షూటింగ్ పూర్తి

చార్మింగ్ స్టార్ శర్వా నటిస్తున్న పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారి. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవ్వులు, భావోద్వేగాలు, ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామా కలయికలో పర్ఫెక్ట్ ఫెస్టివల్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. ఇటీవలే రిలీజ్ చేసిన టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా జనవరి 14వ తేదీన సాయంత్రం 5:49 గంటలకు ఫస్ట్ షోతో థియేటర్లలో విడుదల కానుంది.



# 'జైలర్ 2'లో షారుక్ ఖాన్..

## ఆకాశాన్నంటుతున్న అంచనాలు!



సూపర్‌స్టార్ రజనీకాంత్ కెరీర్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన చిత్రం 'జైలర్'. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. ఆ విజయంతోనే ఇప్పుడు తెరకెక్కుతున్న 'జైలర్ 2'పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. 'జైలర్' మొదటి భాగంలో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్ వంటి అగ్ర నటులు అతిథి పాత్రల్లో మెరిసి అభిమానులను అలరించారు. అదే ట్రెండ్‌ను కొనసాగిస్తూ, 'జైలర్ 2'ను మరింత భారీగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి చేసిన వ్యాఖ్యలు ఈ హైప్‌ను మరింత రెట్టింపు చేశాయి. మిథున్ చక్రవర్తి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ సీక్వెల్‌లో షారుక్ ఖాన్, మోహన్‌లాల్, రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్ కీలక అతిథి పాత్రల్లో కనిపించనున్నారని వెల్లడించారు. ముఖ్యంగా షారుక్ ఖాన్ పేరు అధికారికంగా వినిపించడంతో, అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సీక్వెల్‌లో తన పాత్ర గురించి ఇప్పటికే శివరాజ్‌కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్ట్ 1 ఎక్కడ ముగిసిందో, అక్కడి నుంచే పార్ట్ 2 ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. తన పాత్రకు ఈసారి ఎక్కువ స్క్రీన్ టైమ్ ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే కొంత షూటింగ్‌లో పాల్గొన్నానని, జనవరిలో మిగతా భాగం పూర్తి చేస్తానని తెలిపారు. 'జైలర్'లో రజనీకాంత్‌ను పవర్‌ఫుల్‌గా చూపించిన విధానం, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, స్టైలిష్ ప్రెజెంటేషన్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అదే స్టైల్‌ను మరింత అప్‌గ్రేడ్ చేసి, 'జైలర్ 2'ను మరింత గ్రాండ్‌గా తీర్చిదిద్దుతున్నారని సినీ వర్గాల సమాచారం. మరోవైపు, 2026 జూన్ 12న 'జైలర్ 2'ను విడుదల చేయాలని చిత్ర యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రమోషన్లతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.



# హాట్ బాంబ్ పేల్చిన ప్రగ్యా జైస్వాల్..

ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు ఎక్కువగా తోటి నటీనటుల బర్తడే పార్టీలకు , పెళ్లిళ్లకు, ఇతర ఈవెంట్లకు హాజరవుతూ ఆ ఈవెంట్లలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అక్కడ తమ దుస్తులతోనే కాదు తమ అందాలతో కూడా అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఆ ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఒక బర్తడే పార్టీలో సందడి చేసిన బాలయ్య బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ ఊహించని రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అటు సెలబ్రిటీలను కూడా తన అందంతో మెస్మరైజ్ చేసింది. %అసలు విషయంలోకి వెళ్తే.. రకుల్ ప్రీత్ సింగ్ భర్త ప్రముఖ నిర్మాత, నటుడు అయినా జాకీభగ్నాని పుట్టినరోజు వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పలువురు సెలబ్రిటీలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు జాకీ భగ్నానీ.అలా బర్తడే వేడుకకు హాజరైన ప్రగ్యా జైస్వాల్ తన అందంతో అందరిని ఒక్కసారిగా మెస్మరైజ్ చేసింది. పింక్ కలర్ మినీ షాట్ ధరించిన ఈమె.. పాపారాజీల ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఈమె అందాలను చూసిన అభిమానులు ప్రగ్యా అందాలతో హాట్ బాంబు పేల్చింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే తన గ్లామర్ తోనే అందర్నీ కట్టి పడేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. 2014లో తమిళ్ చిత్రం విరాట్టు ద్వారా నటన రంగంలోకి అడుగు పెట్టిన ఈమె.. ఆ తర్వాత 2015లో తెలుగు పీరియాడికల్ డ్రామా కంచె సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుంది.. మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన ఈ సినిమాకి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఇందులో ప్రగ్య కట్టు బొట్టుతో అందరి దృష్టిని విపరీతంగా ఆకట్టుకుంది. ఇందులో అత్యుత్తమ నటన కనబరిచినందుకు గాను ఉత్తమ నూతన నటి విభాగంలో గద్దర్ అవార్డును దక్కించుకుంది. అలాగే సౌత్ ఫిలింఫేర్ అవార్డు కూడా లభించింది. తెలుగులో మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అటు హిందీ రంగ ప్రవేశం చేసింది. అక్కడ టిటూ ఎంబీఏ అనే సినిమాతో బాలీవుడ్ రంగ ప్రవేశం చేసింది. తెలుగులో నక్షత్రం , ఆచారి అమెరికా యాత్ర వంటి చిత్రాలలో నటించినా పెద్దగా గుర్తింపు రాలేదు.

# 'హైలెస్సో'లో వడ్డీ కాంతమ్మగా..

సుడిగాలి సుధీర్‌గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి అద్భుతమైన స్పందన వస్తోంది. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. బుధవారం అక్షరగౌడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ వడ్డీ కాంతమ్మగా ఆమె ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వడ్డీ కాంతమ్మ గెటప్ లో అక్షరగౌడ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

